జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 355 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:34 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మార్చి 2న ఆస్కార్ పురస్కారాల వేడుక

### లాస్ ఎంజిల్స్ వేదికగా ప్రదానోత్సవం

న్యూయార్క్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న 97వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవం మార్చి 2న భారత కాలమానం ప్రకారం మార్చి 3న అమెరికాలోని లాస్ఏంజెల్స్‌లో

మిగతా1 2లో..

## కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం

- ఇరు రాష్ట్రాలు జాగ్రత్తగా వాడుకోవాలి
- కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం,

మిగతా 2లో..

## ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

### కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది

- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
- కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి
- ముగిసిన మహాకుంభ మహోత్సవం
- శివరాత్రి స్నానాలతో కుంభమేళాకు ముగింపు
- నభూతో..న భవిష్యత్ అన్న చందంగా సాగిన క్రతువు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు.

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

### 3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన
### గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో



## ఎన్ని చట్టాలు చేసినా.. కఠినంగా అమలు చేయాలి

- మహిళలకు భరోసా ఉందన్న నమ్మకం కలిగించాలి
- ప్రభుత్వం, పోలీసులు, ప్రజలకూ బాధ్యత ఉంది
- పుణె అత్యాచార ఘటనపై మాజీ సీజెఐ చంద్రచూడ్



ముంబై,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన చట్టాలను సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని సుప్రీం మాజీ సిజె జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు.. ఎక్కడికి వెళ్లినా తాము సురక్షితంగా ఉన్నామనే నమ్మకాన్ని మహిళలకు కలిగించాలన్నారు. ఇలాంటి కేసుల్లో సరైన దర్యాప్తు, కఠిన చర్యలు అత్యంత కీలకం అన్నారు.. న్యాయవ్యవస్థ, పోలీసులకు పెద్ద బాధ్యత ఉంది.

మిగతా 12లో..

## వ్యాక్సిన్ దుష్ప్రభావంతో చనిపోయిన వారి సంగతేంటి?

- వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలి
- సుప్రీం ధర్మాసనం సూటి ప్రశ్న

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): కోవిడ్ వ్యాక్సినేషన్ దుష్ప్రభావాల కారణంగా చనిపోయిన వారికి పరిహారంపై కేంద్రం స్పందించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. కరోనా

మిగతా 12లో..

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

### వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ
### దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించాం
### హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సీఎం రేవంత్




హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు. మాదాపూర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. 'తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను

మిగతా 2లో..

## ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ

### వివాదాల పరిష్కారానికి అంగీకారం
### ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ఎమ్మార్ ప్రాపర్టీతో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వారి న్యాయకమిటీ అందించే సూచనలు,సలహాలు స్వీకరిస్తామని తెలిపింది. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్ లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ ఆఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

మిగతా 2లో..

## రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

- సహాయక చర్యల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు
- జగన్‌తో అంటకాగి నీటి చౌర్యానికి సహకరించిన బీఆర్ఎస్
- రాజకీయాలకు ఓ హద్దు ఉండాలి
- కొండగట్టు, మాసాయిపేట ఘటనలు మరిచారా
- శ్రీశైలం పవర్ ప్లాంట్ అగ్ని ప్రమాదంలో ఆరుగురు మృతి గుర్తుందా
- హరీష్‌రావు రాజకీయాలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్
- వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు
- ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్ధాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని

మిగతా 2లో..



## బెంగాల్లో దొంగ ఓట్లను చేర్పించిన భాజపా

- ఈసీ సహకారంతో నకిలీ ఓటర్లను చేర్పించారు
- వీటిని తొలగించకుంటే.. ఈసీ ముందు ధర్నా చేస్తాం
- బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హెచ్చరిక

కోల్‌కతా,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం సాయంతో ఇతర రాష్ట్రాల నుంచి

మిగతా 12లో..

## నేడు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి రాక

### గాంధీభవన్‌లో ఫ్లెక్సీల ఏర్పాటుకు నో

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన బాధ్యురాలుగా నిమితులైన మీనాక్షి నటరాజన్ శుక్రవారం హైదరాబాద్ రానున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఇకపై బ్యానర్లు, కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను ఆదేశించింది. ఆమె నియామకం ఖరారు అయిన

మిగతా 12లో..

## ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం

- నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోని వైనం
- సొరంగం పనుల్లో కానరాని పురోగతి
- ఆందోళనకు దిగిన భారాస.. అడ్డుకున్న పోలీసులు
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన బీఆర్ఎస్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్‌రావు



నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. 'సహాయక చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ఆరు రోజులు గడిచినా చిక్కుకుపోయిన వారి ఆచూకీపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,300 కోట్లు ఖర్చు పెడితే.. భారాస ప్రభుత్వం రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ప్రభుత్వం ఆపటం లేదన్నారు.

# సంపాదకీయం

## వాణిజ్య పంటలకు మార్కెట్ కల్పించలేని పాలకులు !

రకరకాల వాగ్దానాలు..రకరకాల పథకాలు...రైతులను ఆదుకునేందుకు మద్దతు ధరలు..ఇలాంటి ప్రకటనలతో ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించి అధికారంలోకి వస్తున్నా..అన్నదాతల విషయంలో ఏ ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించడం లేదు. దీనికంతటికి ఈ దేశంలో సమగ్ర వ్యవసాయ విధానం లేదు. ఏ పంటలు పండించాలి..ఏ పంటలు ఎగుమతి చేయాలన్న దానిపై పాలకులకు అవగాహన లేకుండా పోతోంది. రైతుల నుంచి సమాచారం వచ్చినా పట్టించుకోవడం లేదు. ప్రధానంగా మనదేశంలో వరి,గోధుమ, జొన్నలు లాంటి తృణధాన్యాలతో పాటు, వాణిజ్య పంటలకు కూడా అవకాశం ఉంది. మన నేతలు అన్ని పంటలకు అనువుగా ఉన్నాయి. ప్రధానంగా వాణిజ్య పంటలను విపరీతంగా పండించే ఛాన్స్ ఉంది. మిర్చి, పసుపు, పత్తి, అల్లం వెల్లుల్లి లాంటి పంటలను కూడా ఎగుమతులు చేసేలా పండించుకునే వీలుంది. రైతులు చెమటోడ్చి ఈ పంటలను ఏటా పండిస్తూనే ఉన్నారు. అయినా పంటల దిగుబడి రాగానే మద్దతు ధరల పేచీ..ఎగుమతుల విధానంలో పేచీ...ఇలా సవాలక్ష కొర్రీలతోరైతులను ఆగం చేస్తున్నారు. ఇంతెందకు ఇటీవల ఎపిలో మిర్చి పండించిన రైతులకు ప్రభుత్వాలు చుక్కలు చూపుతున్నాయి. తెలంగాణలో మిర్చితో పాటు పత్తి, పసుపు పంటలకు సకాలంలో గిట్టుబాట ధరలు రావడం లేదు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి కబుర్లు చెబుతున్న సిఎం చంద్రబాబు నాయుడు మిర్చి సేకరణ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి. పండించిన పంటలను కొనుగోలు చేసి, పేదలకు తక్కువ ధరలకు అమ్మడం కూడా ఓ రకంగా ఆదుకోవడమే అవుతుంది. ఎగుమతులను పెంచుకోవడం ద్వారా రైతులకు అండగా నిలవవచ్చు. కానీ అలా జరగడం లేదు. రూపాయికే కిలో బియ్యం ఇస్తున్న ప్రభుత్వం ఈ దండగమారి పథకాన్ని ఎత్తేయడం లేదు. ఉపాధిహామీతో పనికిరాని పనులు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఉచిత పథకాలతో కూలీలు కూడా దొరకడం లేదని సుప్రీం జడ్జి వ్యాఖ్యానించినా మొద్దు నిద్ర వీడడం లేదు. తమ భద్రతకు వేలకోట్లు ఖర్చు చేస్తున్న నాయకులు రైతుల కోసం మాత్రం బిచ్చం వేసినట్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో మిర్చి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో కూడా ఇప్పుడు మిర్చి బాగా పండింది. నిజానికి వ్యవసాయాధారిత పరిశ్రమలను పెట్టి పంటలను కొనుగోలు చేసి, మిర్చి పౌడర్‌ను తక్కువ ధరలకు ప్రజలకు అందించవచ్చు. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. మార్కెట్లో డబ్బు చెలామణి అవుతుంది. ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో ప్రోత్సాహకాలతో పంటలను అమ్మించే ప్రయత్నం చేయవచ్చు. దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పెంచితే విదేశీ మారకం పెరగగలదు. కానీ అలా చేయడం లేదు. ఎపిలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను బేషరతుగా ఆదుకోవడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడడం కూడా తప్పే. ఇలాంటి సందర్భంలో ఎలా ఆదుకోవాలన్న ఆలోచన లేకుండాపోతోంది. లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేగాని మిర్చి సాగు సాధ్యం కాదు. నారు నాటినప్పటి నుండి పంట చేతికివచ్చేంతవరకు మిర్చి రైతుది దినదిన గండం బతుకే! చీడ, పీడలు, తెగుళ్ల బెడద ప్రతిరోజూ వెంటాడుతున్నది. వీటన్నింటిని అధిగమించి యార్డు దాకా తెచ్చిన సరుకుకు నామమాత్రపు ధర కూడా పలకకపోతే సాగు చేసిన రైతు పరిస్థితి ఏమిటన్న ఆలోచన చేసేదెవరు. ఆదుకోవాలని కోరితే పండిన పంటలో పావు వంతే కొంటామనడం ఏ విధమైన ఊరడంపో అర్థం కాదు. మిగిలిన పంటను ఎవరికి అమ్ముకోవాలన్నది వారే చెబితే బాగుండేది. గత ఏడాది గరిష్టంగా క్వింటాకు 28 వేల రూపాయలు ధర పలికితే, ఇప్పుడు కేవలం 11,781 రూపాయల రేటు ఎలా నిర్ణయించారు. దీనికి ప్రాతిపదిక ఏమిటన్నద ఇపాలకులు వివరించాలి. అది కూడా నెలరోజుల వరకే కొంటామని చెప్పడం మరీ దారుణం. ఈ తరహా విధానాలు మిర్చి రైతాంగానికి పెనుశాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వం మద్దతుగా ప్రకటించిన 11,781 రూపాయలను ప్రామాణికంగా తీసుకుని గత ఏడాది ధరలతో పోలిస్తే ఎకరాకు రెండు లక్షల రూపాయల నష్టం వస్తుందని రైతులు లెక్కలు వేసి చెబుతున్నారు. ఇంత ఘోరంగా పరిస్థితులు ఉంటే, రాష్ట్రంలో ఏ రైతు కూడా కష్టాల్లో లేరని ఉభయ సభల నుద్దేశించి చేసిన ప్రసంగంలో గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం చెప్పించడం మరీ దారుణం! ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించాలి. తక్షణం నాఫెడ్, మార్క్‌ఫెడ్‌లను రంగంలోకి దించి రైతాంగం కోరుతున్నట్లు క్వింటాకు కనీసం 20 వేల రూపాయల చొప్పున చెల్లించి, మొత్తం పంటను కొనుగోలు చేయాలి. అన్ని రకాల షరతులను ఎత్తివేయాలి. దీనికోసం అవసరమైతే కలిసివచ్చే శక్తులను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పాలక కూటమికి రాజకీయంగా ఇబ్బంది అనుకుంటే రైతులను, అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి కేంద్రం వద్దకు వెళ్లాలి. ఢిల్లీ పాలకుల మెడలు వంచి మిర్చి రైతులకు న్యాయం జరిగేలా చూడాలి. ఒకసారి రైతు ఈ ధరకు పావు వంతు సరుకును అమ్మిన తరువాత మిగిలిన సరుకుకు ఎంత ధర పలుకుతుందో తెలియంది కాదు. ట్రేడర్లు అంతకన్నా తక్కువకే కొంటారు తప్ప ధరలు పెంచరు. నెలరోజుల గడువు ముగిసిన తరువాత మార్కెట్‌కు వచ్చే సరుకు పరిస్థితి ఏమిటన్న ఆలోచన కూడా చేయరంటే...వీరికి పంటలపై ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకోవచ్చు. ఉదయం లేచింది మొదలు మార్కెట్ ఎకానమి సూత్రాలను వల్లించే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు మార్కెట్ ఒడిదుదుకులు, పంటల గురించి అవగాహన లేదనుకోవాలి. లాభాల పంటను, రైతులకు నష్టాల మంటను మిగల్చడం కాక మరోటి కాదు. ఆర్థికంగా రాష్ట్రం అనేక కష్టాలు ఎదుర్కుంటుంటే వర్కింగ్ కేపిటల్‌ను ఏర్పాటు చేసుకోవాలనడం, ఖర్చులో సగభాగాన్ని రాష్ట్రమే భరించాలని కేంద్రం షరతులు పెట్టడం మరింత దుర్మార్గం. ఇంత నిర్దయగా కేంద్రం వ్యవహరించినా, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు పెదవి విప్పడానికి సైతం సిద్ధపడకపోవడం బాధాకరం! తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ తీరు, రైతులను ఆదుకనేలా లేదు. సొంతంగా పంటల కొనుగోలు విధానాలు అవలంబించాలి. గుంటూరు మిర్చి యార్డు నుండి చైనా, శ్రీలంక, బంగ్లాదేశ్, ఇండోనేషియా, థారులాండ్‌లకు మిర్చి ఎగుమతులు అత్యధికంగా జరుగుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం నుండి 1.79 లక్షల టన్నుల మిర్చిని చైనా దిగుమతి చేసుకుంది. వీటి విలువ 4,123 కోట్ల రూపాయలు! అయితే, అమెరికాతో అంటకాగే విధానాల్లో భాగంగా చైనాతో పాటు పలు ఇతర దేశాలకు చేసే ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టింది. ఫలితంగా ఎగుమతుల మార్కెట్ భారీ స్థాయిలో క్షీణించి, నిల్వలు పేరుకుపోయాయి. రైతాంగం ఆందోళన నేపథ్యంలో చైనాతో ఆర్డర్లను పునరుద్ధరించడానికి రాష్ట్ర మార్కెటింగ్ అధికారులు ప్రయత్నించినప్పటికీ కేంద్రం నుండి సానుకూల స్పందన రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. సమగ్ర పంటల విధానం అవలంబించాలి. ఎగుమతులు దిగుమతులపై సమీక్షించాలి. అప్పుడే వ్యవసాయరంగం పురోగమించగలదు.

# రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. అప్పుడు హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా అని నిలదీశారు. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేరన్నారు. ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని విమర్శించారు.. పాలమూరు రంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు.

ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశారని ప్రశ్నించారు. తనకు హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని..తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు. భారతదేశంలో టన్నెల్ ప్రమాదాల్లో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్ధాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. రాజకీయం చేయడానికో హద్దు ఉండాలని హరీష్ రావుకు మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి చురకలు అంటించారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలు జరుగుతుంటే రాజకీయం చేస్తారా అని మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోతే.. నాడు కేసీఆర్ వెళ్లలేదు. కేసీఆర్ ఫామ్‌హౌస్ దగ్గర్లోనే మాసాయిపేట రైలు ప్రమాదం జరిగింది. రైలు ప్రమాదంలో చిన్నారులు చనిపోతే కేసీఆర్ కనీసం పరామర్శించలేదు. గతంలో శ్రీశైలం పవర్ ప్లాంట్ అగ్ని ప్రమాదంలో ఆరుగురు ఉద్యోగులు చనిపోతే కనీసం వెళ్లి చూడలేదు. పాలమూరు పంప్‌హౌస్‌లో ప్రమాదం జరిగి ఆరుగురు చనిపోతే స్పందించలేదు. ఇప్పుడేమో ప్రమాదం జరిగిన చోట రాజకీయం చేయడానికి హరీశ్‌రావు వచ్చారు. హరీశ్‌రావుకు అనుభవం ఉంటే పదేళ్లలో ప్రాజెక్టు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. నిపుణుల చర్యలకు ఇబ్బంది కావొద్దని అందరినీ లోపలికి పంపట్లేదు. టీబీఎం వెనుక ఉన్న బురద తొలగింపు పనులు జరుగుతున్నాయి. బురద తొలగింపు పూర్తికాగానే మిషన్ శిథిలాలు తొలగిస్తాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు రెండ్రోజుల్లో పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకం పనులు చేపడతామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. టన్నెల్ కూలిపోవడానికి గత ప్రభుత్వ వైఫల్యమేనని ఉత్తమ్ ఆరోపించారు. గత ప్రభుత్వం టన్నెల్‌లో నీటి తొలగింపు పనులు కూడా చేపట్టలేదు. టన్నెల్‌లో నీటిని తోడివేసి ఉంటే.. ఇప్పుడీ ప్రమాదం జరిగేది కాదు. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలు తీసుకునే ప్రాజెక్టును పక్కకు పెట్టారు. టన్నెల్ పూర్తి చేసి ఉంటే 4.50 లక్షల ఎకరాలకు నీళ్లు అందేవని అన్నారు.. భారాస చేపట్టిన ప్రాజెక్టులన్నీ వాళ్ల జేబులు నింపుకొనేందుకే. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం కడితే అది మూడేళ్లకే కూలిందని గుర్తు చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబీఎం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బురద తొలగించే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబిఏం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరుచేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

# ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

మొదటిపేజీ తరువాయి..

నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు. మహాకుంభమేళా సంబరం ముగిసింది. అనూహ్యంగా ప్రపంచమంతా భారత్ వైపు చూసేలా ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగింది. కోట్లాదిమంది హాజరై పుణ్యస్నానాలు చేసిన ఇతివృత్తం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పవచ్చు. ఓ రకంగా ఇది న భూతో..న భవిష్యత్ అన్న తీరుగా సాగింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా మహాఘట్టం బుధవారంముగిసింది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా.. మహా శివరాత్రి పర్వదినంతో ముగిసింది.. చివరి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహాకుంభమేళాలో మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున 45 రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో ఇప్పటివరకు 65 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్టు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.. చివరి రోజున గణాంకాలు చూసుకుంటే.. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.. ఏడు శైవ అఖారాలకు, మహాకుంభ్-2025 బుధవారం నాడు గొప్ప ఊరేగింపుల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలతో మహాశివరాత్రి నాడు ముగిసింది. ఊరేగింపులో భాగంగా, 10,000 మందికి పైగా నాగ సాధువులు, పండుగ ఉత్సాహాన్ని పెంచుతూ, కాశీ రోడ్ల గుండా తమ దేవతలు, జెండాలతో, త్రిశూలాలు, కత్తులు, గదలను ప్రదర్శిస్తూ 'హర్ హర్ మహాదేవ్' నినాదాల మధ్య పాడుతూ, నృత్యం చేస్తూ ప్రదర్శన చేశారు. శివరాత్రి రోజున పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటేత్తారు. చివరిరోజున కుంభమేళాలో భక్తులపై హెలికాప్టర్‌తో పూలవర్షం కురిపించారు.. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే వారిలో మరింత భక్తిభావం పెంచేలా ఇలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినం కూడా కలిసిరావడంతో

'హర హర మహాదేవ్' నామస్మరణలతో త్రివేణీసంగమం ఘాట్లు మార్మోగాయి. కుంభమేళాలో చివరి అమృతస్నానం ఆచరించేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే పెద్దసంఖ్యలో ఘాట్ల వద్దకు చేరుకొన్నట్లు అధికారులు తెలిపారు. దేశం నలుమూలలతోపాటు నేపాల్ నుంచి కూడా భక్తుల బృందం ఒకటి తరలివచ్చింది. కుంభమేళా ప్రాంతంలోని అయిదు ప్రధాన శివాలయాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బాలీవుడ్ ప్రముఖనటి ప్రీతి జింటా బుధవారం త్రివేణీసంగమంలో పుణ్యస్నానం చేశారు. కుంభమేళాకు తాను రావడం ఇది మూడోసారి అంటూ ఆమె తన 'ఎక్స్' హ్యాండిల్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీనియర్ అధికారులతో కలిసి గోరఖ్‌పుర్ కంట్రోల్ రూములో తెల్లవారుజామున 4 గంటల నుంచే ఏర్పాట్లను పర్యవేక్షించారు. జనవరి 13న మొదలై నాగ సాధువుల ఊరేగింపులు, మూడు అమృత స్నానాలతో వైభవంగా 45 రోజులపాటు కొనసాగిన మహా కుంభమేళా ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం మొత్తం 65 కోట్లమంది భక్తులు కుంభమేళాను సందర్శించి



పుణ్యస్నానాలు చేశారు. జనవరి 29 నాటి రెండో అమృతస్నానం సందర్భంగా రద్దీ వల్ల జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు చనిపోయిన విషాద ఘటన రాజకీయ దుమారం రేపింది. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ వాంగ్‌ఛుక్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ, సినీతారలు, క్రీడాకారులు త్రివేణీసంగమంలో పుణ్యస్నానాలు చేశారు. ముగింపు వేడుకల్లో భాగంగా భారత వాయుసేన పైలట్లు అద్భుతమైన వైమానిక విన్యాసాలు ప్రదర్శించారు. కుంభమేళాలో భాగంగా మహా శివరాత్రి రోజు చివరి అమృత స్నానం ఆచరించేందుకు కోట్లాది మంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. మహాశివరాత్రి కావడంతో భక్తులు భారీ సంఖ్యలో హాజరవుతుండటంతో మరోసారి యూపీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఎక్కడికక్కడ ఆంక్షలను అమలు చేస్తూ? అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది. కుంభమేళా ప్రాంతాన్ని ఇప్పటికే నో వెహికిల్ జోన్‌గా ప్రకటించి.. సిబ్బందిని భారీగా మోహరించారు. కాగా.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు సీనియర్ అధికారులతో మాట్లాడుతూ.. శివరాత్రి వేడుకలు సజావుగా జరిగేలా చూశారు.

# కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. రెండు జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్ది పాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన నీటిని ప్రణాళికతో వాడుకోవాలని తెలిపింది. పక్షం రోజులకు ఒకసారి పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకెళ్లాలని సూచించింది.

# మార్చి 2న ఆస్కార్ పురస్కారాల వేడుక

మొదటిపేజీ తరువాయి..

జరగనుంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాన్ని సొంతం చేసుకోవటానికి పలువురు నటీనటులు, దర్శకులు పోటీపడ్డారు. 1968 తర్వాత సంగీత నేపథ్యం ఉన్న రెండు సినిమాలు వికెడ్, ఎమిలియా పెరెజ్ ఆస్కార్‌కు నామినేట్ అయ్యాయి. ఆస్కార్ చరిత్రలో రెండు మ్యూజికల్ బ్యాక్‌డ్రాప్ ఉన్న చిత్రాలు 10 లేదా అంత కంటే ఎక్కువ కేటగిరీల్లో నామినేట్ కావటం ఇది రెండోసారి. మొత్తం నామినేషన్లలో రేసులో ఎమిలియా పెరెజ్ 13 విభాగాల్లో ముందంజలో ఉంది. ఉత్తమ దర్శకుడు, రచనా విభాగంలో నామినేట్ కాకుండా 10 కేటగిరీల్లో నామినేషన్లు అందుకున్న మొదటి చిత్రంగా వికెడ్ రికార్డు సృష్టించింది. ఎమిలియా పెరెజ్ సినిమాను జాక్వెస్ ఆడియార్డ్ తెరకెక్కించారు. పరిస్థితుల కారణంగా ట్రాన్స్‌జెండర్‌గా మారిన ఓ డ్రగ్స్ లార్డ్ అనుభవాల్ని తెరపై కళ్లకు కట్టినట్లుగా చూపించటంలో ఆయన విజయవంతం కావటంతో దర్శకుడి విభాగంలో ఆయన నామినేట్ అయ్యారు. హాలీవుడ్ నటి కర్లా సోఫియాగాస్కాన్ ఉత్తమ నటిగా నామినేషన్ దక్కించుకున్నారు. అండర్ వరల్డ్ డ్రగ్స్ నేపథ్యంలో సాగే 'ఎమిలియా పెరెజ్' చిత్రానికిగాను ఆమె ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ ఏడాది ఆస్కార్ బరిలో నిలిచిన మొదటి ట్రాన్స్‌జెండర్ కూడా ఆమె. ఫెర్నాండా టోరెస్ నటించిన ఐయామ్ స్టిల్ హియర్ నామినేషన్ దక్కించుకున్నారు. ఫెర్నాండా టోరెస్ కూడా పోటీపడుతున్నారు. ఉత్తమ సహాయనటుడి విభాగంలో కిరెన్ కల్కిన్ (ది రియల్ పెయిన్), జెరీమి స్ట్రాంగ్ (ది అప్రెంటిస్) ఇదే మొట్టమొదటి ఆస్కార్ నామినేషన్.

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

మొదటిపేజీ తరువాయి..

నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా



సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది. కొన్ని చోట్ల ప్రశాంతంగా, మరి కొన్ని చోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లా, నస్పూర్ మున్సిపాలిటీలోని తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ కాంగ్రెస్ వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుని ఉద్రిక్తత పరిస్థితికి దారితీసింది. దీంతో బీజేపీ కార్యకర్తలపై కాంగ్రెస్ శ్రేణులు దూసుకెళ్ళాయి. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కాగా పోలీసు కమిషనర్ శ్రీనివాస్ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మోహరించారు.స్థానిక ఎస్ఐ కాంగ్రెస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని స్థానిక బీజేపీ నేత కమలాకరరావు ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు.

# ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ

మొదటిపేజీ తరువాయి..

సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగశాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్నంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో ఛీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.



## పోలీస్ అధికారులపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

• అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** : మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని పోలీసులు అధికా ర పార్టీకి తొత్తులుగా మారి వ్యవహరించవద్దని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సం దర్భంగా గోదావరిఖని, నస్పూ ర్, మంచిర్యాల కేంద్రాల్లో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆయన మండిపడ్డారు. ఓటు వేసిన ఓటర్లు బాహటంగా భా జపా గెలుస్తుందని చెబుతుండ డంతో ఓటమిని ఒప్పుకోలేని కాంగ్రెస్ నాయకులు గందర గోళం సృష్టించాలని ఉద్దేశంతో పోలీసుల సాయంతో నస్పూర్ లో సుగుణాకర్ ఎస్ఐ భాజపా కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం తోపాటు పోలీస్ స్టేషన్‌కు తరలించడం మంచిది కాదని ఆయన అన్నారు అదేవిధంగా గోదావరిఖనిలో న్యాయవాదులు భాజపాకు మద్దతుగా ఉం డడంపై గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి న్యాయ మూర్తులతో దురుసుగా వ్యవ హరించడం పై ఆయన మండి పడ్డారు.

అధికార పార్టీ అండ దండలతో అత్యుత్సాహం ప్రద ర్శించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్ట బద్రుల, ఉపా ధ్యాయ నియోజకవర్గాల్లో భా జపా బలపరిచిన అభ్యర్థులు గెలుస్తున్నారనే విషయాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ గుండా లు కేంద్రాల్లో అలజడి సృష్టించ డం, ఓటర్లకు డబ్బులు పంచ డం చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలన గమనించిన మేధావి వర్గమైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ సమ స్యలు పరిష్కారం కావాలంటే శాసనమండలిలో గొంతు ఎత్తి నిలదీయాలన్న భాజపా అభ్య ర్థులే సరైన వారిని గుర్తించి ఓ టు వేశారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు విజయ్, నగేష్, లాలా మన్నా, రఘుపతి, వేద వ్యాస్, దినేష్ మటొలియా, రాజన్న, శివ, త దితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు

• క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ ఐపీఎస్ శ్రీనివాస్






**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)** : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు మరియు భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు ఉన్నారు.

## విధులకు గైరాజర్ అయిన వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు

• జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా






**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27,( ప్రజా జ్యోతి)** : గురువారం ఇంద్రవెల్లి మండ లం లోని ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంలో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ తో పాటు సిఎచ్ ఓ సందీప్, పిహెచ్ ఎన్ జ్యోతి, సూపర్వైజర్ సురేష్ , ఎం ఎల్ ఎచ్ పి పూజా లు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైరాజర్ అవడం తో షోకాజ్ నోటీసులు జారీ చేశారు.అద నపు డీఎంఎచ్ ఓ మనోహర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ విధులకు గైర్హాజరైన వారి పై ఆరా తీశారు.రోగులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ఎల్లవేళలా వైద్య సి బ్బంది అందుబాటులో ఉండా లని, విధులలో నిర్లక్ష్యం వ హి స్తే చర్యలు తప్పవని హెచ్చ రిం చారు. అంతకుముందు ఆసుపత్రి లోని మెడిసిన్ స్టోర్ రూమ్, ఒపి తో పాటు ప్రసవాల గది, ప్రాథమిక పరీక్ష గది, ఈసీజీ గదులను , %జుష్ట్రఏ, జుఐజ, ఊఊ% ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయా లేదా, ఐరెన్ పోలిక్ మాత్రలు పాఠశాలల లో ప్రతి వారం అందించాల్సి ఉంటుందనీ, విద్యార్థులకు ఇరన్ పొలిక్ మాత్రలు ఇస్తున్నారా లేదా, తదితర వివరాలను డాక్టర్ పూజిత ను అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్ లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు, సిబ్బంది ఉన్నారా , లేరా ? పరిశీలించి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వారికి వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి నరేందర్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో వైద్య సేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకు న్నారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో మందు ల కొరత లేకుండా స్టాక్ పూర్తి కాక ముం దే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకో వాల నీ, గర్భిణీ ల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. అనంత రం టాయిలెట్ ను పరిశీలించ గా శుభ్రంగా లేకపో వడంతో అసహనం వ్యక్తం చే శారు.ఈ కార్యక్రమం లో డాక్ట ర్ పూజిత, రజినీ కాంత్, డీఎం ఎల్ టి అన్సారి, తదితరు లు ఉన్నారు.

## సామూహిక వివాహాలు పేదలకు వరం:ఆత్రం సుగుణక్క





**జైనూర్ సిర్పూర్ (యు) ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** : సామూహిక వివాహాలు పేదలకు వరం లాంటివని,అవి పేదలకు ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క తెలిపారు.సిర్పూర్-యు మండలంలోని మహాగాం గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సూరోజీ బాబా పుణ్యథితిని పురస్కరించుకొని గురువారం సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి.కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన సుగుణక్క నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకలు అందించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ సూరోజీ బాబా పుణ్యథితిని పురస్కరించుకుని ప్రతి ఏడాది సామూహిక వివాహాలు జరుపటం, ఈ ఏడాది కూడా 15 జంటలకు వివాహాలు జరిపించటం అభినందనీయమని అన్నారు.ఆదివాసీలు ఇలాంటి సాంప్రదాయం పాటించడం మంచి పరిణామమని, ఇలాంటి వివాహాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.కట్న కానుకల సాంప్రదాయాన్ని వీడి సమసమాజ నిర్మాణానికి ఇలాంటి వివాహాలు పెరగాలన్నారు.నేడు పేదలు తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయాలంటే అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పెళ్లిళ్లు చేయాలంటే వారికి ఎంతో కష్టం అని, ఇలాంటి సమయంలో పేదలకు ఉచిత వివాహాలు ఏర్పాటు ఎంతో అవసరమన్నారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు కష్టం కాకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కైలాస్,కమిటీ సభ్యులు గేడం జగ్జీవన్,మెస్రం లక్ష్మణ్,ఆత్రం ఆనంద్ రావ్,ఊర్వత మోహన్,ఆత్రం తుకారాం,ఆత్రం దత్తు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనక ప్రతిభ, పెందోర్ ప్రకాష్, ఉయిక చందన్ షా, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఎం.ఎల్.సి.ఎన్నికల పోలింగ్

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





**జైనుర్ ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** : మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లాలోని జైనూర్, కెరమెరి మండలాలలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని తెలిపారు.

పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, విద్యుత్, వెలుతురు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి వరసలో నిలబడి ఉన్న వారికి చిట్టీలు అందించి వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తీగలపహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత

• ఇరువర్గాల మధ్య రాళ్ల దాడులు, తోపులాట • పోలీసుల జోక్యంతో అదుపులోకి వచ్చిన పరిస్థితి




**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** : మంచిర్యాల జిల్లా, నస్పూర్ పట్టణంలోని తీగల్ పాహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రి క్త వాతావరణం నెలకొంది. ఉదయం 8 గంటలకు ప్రశాంతంగా మొదలైన ఉపాద్యాయ, పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కాంగ్రెస్, బిజెపి నాయకులు అరంగేట్రంతో ఉద్రిక్తత వాతావరణానికి దారితీసింది. దారికి అడ్డంగా పెట్టిన బండ్లను, ఓటర్లని ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులు దూరంగా ఉండాలంటూ పోలీసులు వారించడంతో బిజెపి నాయకులు పోలీసులతో వాగ్వి వాదానికి దిగారు. దీంతో కాంగ్రెస్ నాయకులు కల్పించుకొని బిజెపి నాయకుల ను అపద జాలం తో దూషించడం తో ఒక్కసారిగా కోపోద్రేక్తులయ్యారు. దీంతో ఇరువర్గాలు మధ్య బూతుపురాణం ఘర్షణ వాతావరణంకు దారితీసింది. ఇరు వర్గాలు బూతులు తిట్టుకోవ డంతో పరిస్థితి ఉద్రిక్తంగా మా రింది దీంతో కాంగ్రెస్ నాయకు లకు పోలీసులు మద్దతు ఇస్తున్నారు అంటూ తమపై పోలీ సులు చేయి చేసుకున్నారని బిజెపి నాయకులు వాగ్వివాదానికి దిగారు. దీంతో ఆగకుండా పోలీసులపై చర్యలకు ఆందోళన బాట పట్టారు. రాస్తా రోకో నిర్వహించారు. ఇదే అదును చూసుకొని కొందరు అల్లరి మూకలు రాళు విసరడంతో పరిస్థితి అదుపు తప్పింది. దీంతో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మం చిర్యాల డిసిపి భాస్కర్, ఏసీపీ ప్రకాష్‌లు రంగంలోకి దిగి ఇరువర్గాలతో మాట్లాడి, అల్లరి మూకలను చదర గొట్టి పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు. అ నంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ అల్లర్లకు ఆజ్యం పోసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ సంద ర్భంగా ఇరు వర్గాలను ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా సహక రించాలని కోరారు. దీంతో పరిస్థితి చల్లబడింది.

## బజార్ హాత్నూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ జీ నగేష్




**బజార్ హాత్నూర్ ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)** : పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును గురువారం ఆదిలాబా ద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గె లుపు ఖాయమని, రాష్ట్ర ప్ర జలు బిజెపి వైపు



చూస్తున్నార ని అన్నారు. నగేష్‌తో పాటు బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెం బర్, మాజీ జడ్పిటిసి సభ్యుడు తాటిపల్లి రాజు, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు అల్క గణేష్ నానంరమణ, కొత్తపల్లి శంకర్, పాక్స్ చైర్మన్ వెంకన్న, న్యాయవాది రాములు, చట్ల ఉత్తమ్, చట్ల సుఖదేవ్, సూది నడకుమార్, కనపర్తి చంద్రకాంత్, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శివరాత్రి మహోత్సవాలు





**జైనూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** : కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ ముందుగా శ్రీ పూలజీ బాబా సమాధి దర్శనం గ్రంథ పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మాట్లాడుతూ రెండు రోజులుగా ఎంతో శాంతి యుత వాతావరణంలో భజన కిర్తనాలతో ఎంతో ఘనంగా నిర్వహించారు పట్నాపూర్ ఆధ్యాత్మిక ధ్యాన కేంద్రం అభిరుద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తాం శ్రీ పూలజీ బాబా తపస్సు చేసిన దామాజి పుణ్యక్షేత్రం తపోభూమి మల్లంగి యందు భక్తులకు సౌకర్యాలు నిమిత్తం అటవీ శాఖ అనుమతి తీస్కొని అభిరుద్ధి చేస్తాం ఇప్పటికే పలు నిధులతో అభిరుద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెల్పారు వారితో పాటు సిద్దేశ్వర్ సంస్థాన్ అద్యుక్షుడు కేశవ్ రావు ఇంగిలే గౌరవ అద్యుక్షుడు వమాన్ రావు ఇంగిలే ఆంధ్ సంఘం జిల్లా అద్యుక్షుడు విష్ణు ముఖడే నాయరాయన్ తదితరులు పాల్గొన్నారు.

## చోర్గావ్ శివాలయంలో ప్రత్యేక పూజలు



**నార్నూర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** : నార్నూర్ మండలంలోని చోర్ గామ్‌లో ఉన్న పుణ్యక్షేత్రం శివాలయం మందిరంలో మహాశివరాత్రిని పురస్కరించు కొని అంగరంగ వైభవంగా శోభయాత్ర వేడుకలో దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ సంత్ రామ్ సింగ్ మహారాజ్ మహారాజ్,శ్రీరామ్ మహారాజ్, సుభాష్ మహారాజ్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న వారికి గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం మహిళలు యువకులతో శోభయాత్రలో పాల్గొన్నారు . వారితో పాటు కార్యక్రమంలో , మాజీ ఏఎంసి చైర్మన్ జాధవ్ శ్రీరామ్ నాయక్, రెడ్డి నాయక్,నారాయణ నాయక్,కనక ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చోర్గావ్ శివాలయంలో ప్రత్యేక పూజలు



**నార్నూర్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** : నార్నూర్ మండలంలోని చోర్ గామ్‌లో ఉన్న పుణ్యక్షేత్రం శివాలయం మందిరంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా శోభయాత్ర వేడుకలో దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ సంత్ రామ్ సింగ్ మహారాజ్ మహారాజ్,శ్రీరామ్ మహారాజ్, సుభాష్ మహారాజ్ లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న వారికి గ్రామస్తులు స్వాగతం పలికారు. అనంతరం మహిళలు యువకులతో శోభయాత్రలో పాల్గొన్నారు . వారితో పాటు కార్యక్రమంలో, మాజీ ఏఎంసి చైర్మన్ జాధవ్ శ్రీరామ్ నాయక్, రెడ్డి నాయక్,నారాయణ నాయక్,కనక ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న విద్యార్థిని!



**జన్నారం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27** : జన్నారం మండలంలోని బాదంపల్లి జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని అవంతిక హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మధ్యాహ్నం హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో విద్యార్థిని అవంతిక, ఆమె గైడ్ టీచర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవంతిక తన ప్రయోగాన్ని ప్రదర్శించారు. వారిని రాష్ట్రపతి నిలయం అధికారులు, పాఠశాల హెచ్ఎం జాడీ ప్రభాకర్, తదితరులు అభినందించారు

## జన్నారంలో పోలింగ్ సరళిని పరిశీలించిన పట్టభద్రుల అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి!



**జన్నారం ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27** : జన్నారం ప్రజాస్వామ్య బదంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటనే ఆయుధాన్ని వినియోగించుకోవడానికి నూతన ఉత్సాహంతో, ముందుకు వచ్చి ప్రజాస్వామ్యంను కాపాడటంలో భాగస్వాములు అవుతున్నారని పట్టభద్రుల అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధానంను పరిశీలించారు.కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి .భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రూపొందించి,ప్రజలందరికి నిజమైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకోవడానికి ఓటనే ఆయుధాన్ని అందించారని, ప్రతి ఒక్క పట్టభద్రుడు ఉపాధ్యాయుడు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)** : రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై రామకృష్ణాపూర్ పోలీసులు ఆకస్మిక దాడి చేసి 11 మందిని అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.వారి వద్ద నుండి 38, 290 నగదు, నాలుగు మోటరు సైకిల్లు, ఒక కారు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఏమాజి




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి)** : ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటిసి ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొయ్యల ఏమాజి పరిశీలించారు. సిర్పూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లోని బెల్లంపల్లి, తాండూరు, కన్నేపల్లి, కాగజ్ నగర్, సిర్పూర్ తదితర మండలాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. మెజారిటీ ఓటర్లు బిజెపి వైపు మొగ్గు చూపారు అని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో స్థానిక ఎంఎల్ఏ పాల్వాయి హరీష్ బాబు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కేశవ్ రెడ్డి, పులగం తిరుపతి, గోవర్ధన్, శేషగిరి, చిరంజీవి, మహీధర గౌడ్, కమల, శీతల్, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సింది పోయి పదవుల కోసం దిగజారడం సిగ్గుచేటు

- ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు అని మేధావుల సంఘాలు మండిపాటు
- గద్వాలలో మేము తప్ప వేరేవాళ్లు ఎవరు ఉండకూడదు
- ముఖ్యంగా బీసీ బిడ్డలను ఎదగనివ్వం
- బీసీ బిడ్డలు ఎదుగుతే మాది గద్వాలలో నడవదు అనట్టు ఉంది ఎమ్మెల్యే తీరు
- ఏదేమైనా మాదే నడవాలి ఓట్లు అవసరం ఉన్నప్పుడు ప్రజలతో అవసరం గెలిచాక అవసరం లేదు
- కాంగ్రెస్‌లోకి పోయిన నీవు బిఆర్ఎస్ పార్టీలో నే ఉన్న అనడానికి సిగ్గుచేటు
- కార్యకర్తలు మా ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నాడు అనేది తెలియక అయోమయంలో ఉన్న కార్యకర్తలు
- ఓట్లు వేసి గెలిపించినందుకు సిగ్గుండాలి ప్రజలకు ఇప్పుడైనా జాగ్రత్త పడాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27:**గద్వాల జిల్లాలో ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే ఊసరవెల్లి కూడా ఈ విధంగా రంగులు మారుస్తుందో లేదో తెలియదు కానీ గద్వాల ఎమ్మెల్యే మాత్రం రంగులు మార్చడంలో ఊసరవెల్లి ఏమి పని చేయదు అంటున్న ప్రజా సంఘాలు అయితే గద్వాల ఎమ్మెల్యే ఎటువైపుఅయోమయంలో ప్రజలు ఒక కాలు కాంగ్రెస్ లో మరొక కాలు బి.ఆర్.ఎస్ లో బి.సి నేతలనుఎదగనివ్వకుండా కుట్రలరాజకీయం. ఈఎమ్మెల్యేఎటువైపోతలపట్టుకుంటున్నజనంప్రజాస్వామ్యానికి చీకటి రోజులనిమేధావుల సంఘం మండిపటు గద్వాల ఎమ్మెల్యే బి.ఆర్ఎస్ పార్టీ బిఫాం మీద గెలిచి తదనంతరం తమ సొంత కార్యకర్తల చేత వినతిపత్రాలు ఇప్పించుకొని గద్వాల అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నానని ప్రగల్భాలు పలికి కాంగ్రెస్ మంత్రులతో ములాఖాత్ లు నిర్వహించి చివరికీ సిఎల్పీ మీటింగ్ కు హాజరై ఇప్పుడు సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయింపుల కేసు తుది దశకు చేరుకున్న తరుణంలో డ్రామా ఆడుతున్నాడు. రాజ్యాంగంలో 52 వ రాజ్యాంగ సవరణ 1985 చట్టంలో భాగంగా ఒక పార్టీలో గెలిచిన సభ్యుడు మరొక పార్టీలోకి వెళ్లకుడదనే నిబంధన ఉంది.ఆ పార్టీ ఫిరాయింపుల చట్టం వలన ఉచ్చు మెడకు చిక్కుకున్నందుకు ఇప్పుడు కపట రాజకీయం చేస్తూస్థానికంగా ఎదిగే దశలో ఉన్న బిసివాదానికి బిసి నాయకులను ఎదగనివ్వకుండా నాటకీయమైన రాజకీయాలు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఇట్లా దిగజారడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులన్ని ఉద్యమకారులు మేధావులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సభ్యత్వాన్ని ఇటు కాంగ్రెస్ అటు బి.ఆర్.ఎస్ పార్టీలు రద్దు చేసి ఉప ఎన్నికలు నిర్వహించి గద్వాల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కవి రచయిత అవనిశ్రీ డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంఘాల నాయకులు జమ్మిచేడు కార్తీక్,హరిష్,నాగన్న,హాలిమ్ పాషా,వామన్ పల్లి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన కొండా విజయ్





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో వెలిసిన అతి పురాతనమైన శివపార్వతులు గల ఏకైక దేవాలయం శ్రీశ్రీ అఖండలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమావాస్య రోజు ఉదయం శ్రీశ్రీ అఖండలింగేశ్వర స్వామి వారికి ఆలయ పూజారులు సిద్దలింగస్వామి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులకు ఉపవాస దీక్షను విరమించేందుకు అన్నప్రసాద కార్యక్రమ దాత విజయ్ మెడికల్ యజమాని కొండా విజయ్ సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా మాదవి విజయ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో మహాశివరాత్రి వేళ ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీ అఖండలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకొని అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొండా విజయ్ కుటుంబసభ్యులకు ఆ పరమశివుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ పూజారి సిద్ద లింగస్వామి శ్రీ శ్రీ అఖండ లింగేశ్వర స్వామి వారి ఆశీర్వాదాలను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద దాత కొండ మాధవి విజయ్ కుమార్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి చదివేటప్పుడు వున్న
## అద్దె ఇంటిని పరిశీలించిన ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి , ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి లో చదివేటప్పుడు అద్దెకు ఉన్న ఇంటిని మార్చి రెండవ తేదీ వనపర్తి రాక సందర్భంగా సందర్శించనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మెగా రెడ్డి వనపర్తి లోని ఇంటి యజమాని పార్వతమ్మ ను కలిసి ముఖ్యమంత్రి రెండవ తేదీ వనపర్తి వస్తున్నారని మీ ఇంటిని కూడా సందర్శిస్తారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు గోవర్ధన్ సాగర్, శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ సమన్వయకర్త సతీష్, రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అనర్హత వేటు భయముతో గద్వాల ఎమ్మెల్యే హైడ్రామా

- గద్వాల ఎమ్మెల్యే మీపార్టీ ఏది అనేది మీడియా ముందు చెప్పాలి
- దమ్ముంటే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరిని రంజిత్ కుమార్
- ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను రకరకాలుగా మోసం చేసిన ఎమ్మెల్యే
- సుప్రీంకోర్టులో బిఆర్ఎస్ పార్టీ పిరియింపుతో హై డ్రామాచేస్తున్న ఎమ్మెల్యే
- మంత్రి జూపల్లి కృష్ణారావు సమాధానం చెప్పాలి? గద్వాల ఎమ్మెల్యే ఏపార్టీ వ్యక్తి
- కాంగ్రెస్ పార్టీలో చేరాడా లేదా



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27:**అనర్హత వేటు భయంతో గద్వాల ఎమ్మెల్యే హైడ్రామా స్థానిక ఎమ్మెల్యే నిజస్వరూపం జిల్లా ప్రజలు గ్రహించాలి. ఎన్ హెచ్ పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,గద్వాల నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించిన ప్రజలను అభివృద్ధి పేరుతో అనేక రకాలుగా మోసం చేస్తున్నారని గద్వాల నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపుతో హైడ్రామా చేస్తున్నారని మీరు ఏపార్టీలో ఉన్నారో బహిరంగంగా మీడియా ముందు ప్రజలకు తెలియజేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గద్వాల్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.రంజిత్ కుమార్ మాట్లాడుతూ,గద్వాల జిల్లా ప్రతిష్టను రాష్ట్ర వ్యాప్తంగా భంగపరిచి, గంగపాలు చేసేలా స్థానిక ఎమ్మెల్యే హైడ్రామా రాజకీయాలుచేస్తున్నారనిసుప్రీంకోర్టులో బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు అనర్హత వేటు పడుతుందన్న భయంతోనే రాజకీయ డ్రామాలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో చేరలేదని చెప్తూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని కావాలని దురుద్దేశంతో నా ఫోటోలను కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలోవేస్తున్నారని, ఈనెల 11వ తేదీన గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.మీరు నిజంగా బిఆర్ఎస్ పార్టీలో కనుక ఉంటే నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని మీడియా ముందు ఎందుకు మాట్లాడటం లేదని,నిజంగా మీరు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లయితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దీక్ష దివస్ కార్యక్రమానికి మరియు మీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలకు ఎందుకు హాజరు కాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే హైడ్రామాలను గుర్తించాలని,జిల్లాలో బహుజన నాయకత్వం ఎదగనీయకుండా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని, గద్వాల ఎమ్మెల్యే నిజంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నాడో లేదో ప్రకటన ఇవ్వాలని తెలిపారు.ఈనెల 11వ తేదీన గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో స్వయంగా నా అనుమతి లేకుండా ఫ్లెక్సీలో నాఫోటోలను వేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంతకం చేయకుండానే ఫిర్యాదు చేసిన ఘటన వెనుక అంతర్యమేమిటో అర్థం కావడం లేదని పార్టీలతో పాటు జిల్లా ప్రజలు కూడా ఇలాంటి వ్యక్తుల గురించి ఆలోచన చేయాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరాడా లేదా బహిరంగంగా ప్రజలకు చెప్పాలని,ఒక జేబులో బీఆర్ఎస్ పార్టీ కండువా మరొక జేబులో కాంగ్రెస్ కండువా పెట్టుకునితిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. అవకాశం వచ్చినప్పుడు రెండింటిలో ఏదైనా వాడుకోవచ్చని అన్నారు. గద్వాల స్థానిక ఎమ్మెల్యే మీ పార్టీలో చేరనట్లయితే మా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని గద్వాల నియోజకవర్గంలో బంగ్లా బండ్లలకువ్యతిరేకంగా పనిచేస్తున్నామని చెప్పినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక బీసీలకు టికెట్ ఇస్తే గెలుస్తారని తెలిసి, స్థానికేతరులకు టికెట్ ఇచ్చి బహుజన వాదాన్ని మంటగలిపిన నిజమైన ద్రోహి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీ పార్టీనుండి పోటీచేసిన నాయకత్వానికి ప్రధాన బాధ్యతలుఅప్పజెప్పడానికి ఎందుకు చొరవ చూపడం లేదని అన్నారు. అభివృద్ధి కోసం పార్టీలో చేరానని గ్రామాల్లో ఉన్న ప్రజలను కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తూ ఇంకో నాయకత్వాన్ని ఎదగనీయకుండా చేస్తూ సుప్రీంకోర్టులో వేసిన బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపుతో వేసిన కేసును ఎదురుకోలేక ఉప ఎన్నికలు వస్తే వాటిని ఎదుర్కోలేమనే భావనతో ఆడుతున్నటువంటి నాటకమే గద్వాల ఎమ్మెల్యే హై డ్రామా రాజకీయం తప్పా వేరే ఏమి కాదని తెలిపారు. దమ్ముంటే ఉప ఎన్నికలు ఎదుర్కోవడానికి సిద్ధపడాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు ఎంపీ మల్లు రవి గద్వాల ఎమ్మెల్యే మీ పార్టీ వ్యక్తి కానప్పుడు పదేపదే ఇంటికి వెళ్లి రావడం కారణమేమిటో ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు రంగస్వామి, గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్,మల్దకల్,గట్టు ధరూర్ మండల అధ్యక్షులు బి.విష్ణు, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్,అడవి ఆంజనేయులు, మల్దకల్, నాయకులు మీసాల కృష్టన్న, క.పి.రామకృష్ణ, వెంకటేష్, లక్ష్మన్న, సర్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అధికారుల, బ్యాంకర్ల సమన్వయంతో
## పని చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ, రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐ.డి.ఓ.సి. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు.మార్చి 2న,రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రానున్న నేపథ్యంలో ఉద్యోగ మేళా,రుణ మేళా స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ,నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో విద్యా,గృహ రుణాల మంజూరు తక్కువగా ఉండటంతో,వీటిని గణనీయంగా పెంచేలా బ్యాంకర్లు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రుణాలను త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మార్చి 2న ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాకు రానుండగా,వనపర్తిలో ఉద్యోగ మేళా,రుణ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.మార్చి 1న,ఉద్యోగ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ మేళాకు జిల్లా నుండి ఎక్కువ మంది యువకులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ, మండల స్థాయిలో సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రుణ మేళా కోసం బ్యాంకర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,రుణ మంజూరు లక్ష్యాలు,ఇప్పటి వరకు మంజూరైన రూ.200 కోట్ల రుణాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ఆదేశించారు.డిసెంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు మంజూరైన రుణాలపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించి,ఈ సాయంత్రం లోపు సమర్పించాలని సూచించారు.రుణ మేళా,ఉద్యోగ మేళా కోసం ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేయనున్నామని, ముఖ్యమంత్రి వీటిని సందర్శించి లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను,ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పోటెన్షియల్ లింకిడ్ క్రెడిట్ ప్లాన్ బుక్ విడుదల చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం రుణ సామర్థ్యం రూ.57,43,98.43 లక్షలుగా అంచనా వేయబడిందని తెలిపారు. వ్యవసాయం కోసం రూ.2,99,856.66 లక్షలు, దీర్ఘకాలిక పెట్టుబడులు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.1,94,657.34 లక్షలు రూపాయలు కేటాయించగా, ఎం ఎస్ ఎం ఈ రంగానికి రూ.6,06,000 లక్షల రూపాయల అంచనా వేశారని, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.19,284.43 లక్షలుగా రుణ సామర్థ్యాన్ని నిర్ణయించారని తెలిపారు.ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి,జి.యం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు,చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్యా, మత్స్య శాఖ అధికారి షకీలా భాను,పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వం

- 25కి. మీ ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగం పనులు పూర్తి చేసింది కాంగ్రెస్
- 10ఏండ్లలో కేవలం 10 కి. మీ సొరంగం పనులు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- రూ.8లక్షలు కోట్లు అప్పు చేసిన కేసీఆర్.. ఈ ప్రాజెక్టు పనులు ఎందుకు పూర్తి చేయలేదు?
- ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 30లక్షలు ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్‌కు పూలమాల వేశాడా?
- మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి శ్రీకారం
- మంత్రి. జూపల్లి కృష్ణా రావు
- ఆరు గ్యారంటీల్లో 5గ్యారంటీలు అమలు చేసిన ప్రభుత్వం:ఎంపీ. మల్లు రవి
- 14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు: వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా మంత్రి. జూపల్లి మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగ%శీ% పనులు 2006లో ప్రారంభించడం జరిగిందని,దాదాపు 44కి. మీ సొరంగం పనులకు గాను..25కి.మీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి కావడం జరిగిందన్నారు. 10ఏండ్ల కేసీఆర్ పాలనలో 11కి. మీ మాత్రమే సొరంగం పనులు పూర్తి చేశారని..రూ. 8లక్షల కోట్లు అప్పులు చేసి కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో సొరంగం పనులు పూర్తి చేసిన కేసీఆర్.. ఈ పనులు ఎందుకు చేయలేదని జూపల్లి ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 3లక్షలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని, కాంగ్రెస్ కు పేరు వస్తుందనే ఈ పనులు కేసీఆర్ చేపట్టలేదని విమర్శించారు.తక్కువ ఖర్చుతో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని, సమస్యను పరిష్కరించే దిశగా సీఎం. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాజి మంత్రి. హరీష్ రావు శ్రీశైలం సొరంగం సందర్శించి ,ప్రమాదంలో చనిపోయిన సీఎం. రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అనడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి, శ్రీశైలం పవర్ హౌస్ లో చనిపోతే కేసీఆర్ ఏనాడైన సందర్శించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి ప్రశ్నించే అర్హత కేసీఆర్, హరీష్ రావు , ఇతర బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు.టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూల మాల వేశాడా అని ప్రశ్నించారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారని మంత్రి. జూపల్లి కొనియాడారు.

**వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు :ఎంపీ. మల్లు రవి**

ప్రభుత్వం అమలు చేసిన 6గ్యారంటీలో 5గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని.. వనపర్తిలో జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు.సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారని మల్లు రవి అన్నారు.

**తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్న సీఎం. రేవంత్ రెడ్డి :ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలుచేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి,రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్,జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొన్న కారు కిరాణా వ్యాపారి మృతి

* దైవ దర్శనం కోసం వెళ్లి వస్తుండగా ఘటన



**మంగపేట,ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలోని తాడ్వాయి - పస్రా మధ్య అటవీ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం షాపు యజమాని బొల్లా ప్రసాద్(45) సంఘటన స్థలంలోనే మృతిచెందగా కారులో ఉన్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మంగపేట మండల కేంద్రానికి చెందిన కిరాణం వ్యాపారి బొల్లా ప్రసాద్ తన స్నేహితులతో కలిసి బుధవారం రాత్రి 9 గంటలకు ములుగు జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రామప్ప ఆలయంలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలకు వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో తాడ్వాయి సమీపంలో ఎదురుగా వస్తున్న ఇసుక లారీని తప్పించబోయి కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న ప్రసాద్ ఘటనాస్థలంలో అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న సిద్దంశెట్టి శ్రీనివాస్,రామ సుబ్బశర్మ, వెంకటేష్ లకు గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న తాడ్వాయి పోలీసులు ప్రసాద్ మృతదేహాన్ని గాయపడ్డ సిద్దంశెట్టి శ్రీనివాస్,రామ సుబ్బశర్మ,వెంకటేష్ లను 108 వాహనం ద్వారా ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య,ఒక కుమారుడు ఉన్నారు. పండగ రోజు జరిగిన విషాదంతో వ్యాపారి బొల్లా ప్రసాద్ కుటుంబంతో పాటు మంగపేట వర్తక సంఘం సభ్యులలో విషాదం నెలకొంది. బొల్లా ప్రసాద్ మృతికి సంతాపంగా మండలకేంద్రంలోని షాపులను గురువారం వర్తక సంఘ సభ్యులు స్వచ్ఛందంగా మూసివేశారు.

## జాతీయ లోక్ అదాలత్ వినియోగించుకోండి: ముల్కనూర్ ఎస్ఐ



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:** కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి మార్గమని భీమదేవరపల్లిముల్కనూర్ ఎస్ఐ సాయి బాబు తెలిపారు. వచ్చేనెల 3 నుంచి 8 వరకు లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. క్రిమినల్, సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని ఎస్సై సాయిబాబు తెలిపారు. వివరాల కోసం ఎస్సై 8712685131, ఏ ఎస్ ఐ సంపత్ కుమార్,9666252417, హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి 9849550936, నాగేశ్వర్ రావు,9666916168, 778023275 రైటర్ 9440052228, కోర్టు డ్యూటీ ఆఫీసర్ 9666187800 లను సంప్రదించగలరని తెలిపారు.

## మార్పు కోసం తీర్పునిచ్చారు

* ఉపాధ్యాయలోకం శ్రీపాల్ రెడ్డి వెంటే

**తొర్రూరు, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి )** మార్పు కోసం మంచి తీర్పు నిచ్చారని, ఉపాధ్యాయ లోకం శ్రీపాల్ రెడ్డి వెంటే ఉందని పీఆర్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి మద్దతుగా గురువారం పట్టణంలోని ఎస్ బీఐ ఎదుట పీఆర్ టీయూ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు.పోలింగ్ జరిగిన తీరు, ఉపాధ్యాయులు స్పందించిన తీరు తదితర అంశాలపై సంఘ నాయకులు సమాచారం సేకరించారు.సంఘ నాయకులు పోలింగ్ సరళని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం మార్పును కోరుకుంటున్నారని, సమస్యలు పరిష్కరించే నాయకుడు రావాలనే భావన ఈ ఎన్నికల్లో కనిపించిందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా గత కొన్నాళ్లుగా అంకితభావంతో పనిచేస్తున్న శ్రీపాల్ రెడ్డిని ఉపాధ్యాయులు విశ్వసించారన్నారు.ఆయన మండలిలో ఉంటే ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారన్నారు. కొద్దిమంది సంఘంలో పని చేసి ...వ్యతిరేక శక్తులుగా మారారని, పార్టీలు, కులాల అండ తో కొందరు బరిలో ఉన్నప్పటికీ వారిని ఉపాధ్యాయ ఓటర్లు విశ్వసించలేదన్నారు. సంఘం శరణం గచ్చామి అని పార్టీలకతీతంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ఎజెండాగా, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కులాలకు అతీతంగా శ్రీపాల్ రెడ్డి అభ్యర్థిత్వం కనిపించిందన్నారు.

సమస్యల పరిష్కారంలో పీ ఆర్ టీ యూ ముందుందని, సంఘం తరపున అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డిని ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా ఆశీర్వదించారని ఈ ఎన్నికలతో స్పష్టమైనదన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు తోనే గెలవబోతున్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జినుగ విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగం గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ఇనుగుర్తి మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న, రాయిపెల్లి యాకయ్య, భూసాని సోమయ్య, జిల్లా బాధ్యులు గునిగంటి శ్రీనివాస్, గుర్రం వెంకన్న, మోతే శ్రీనివాస్, కొత్తగట్టు కృష్ణ,చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, సారయ్య, రాజేశ్వర్ రెడ్డి, యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాలో 92.83 శాతం పోలింగ్

* ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు
* పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ములుగు జిల్లాలో 92.83 శాతం పోలింగ్ నమోదైంది. ములుగు జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది.ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించు కోవడానికి బారులు తీరారు. గురువారం ఎన్నికలు పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా ములుగు జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు.గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంత్రం నాలుగు గంటలు సమయంలో ముగిసింది.ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడంతో పాటు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.ఎన్నికలు జరుగుతున్న సరళిని జిల్లా కలెక్టర్ తోపాటు అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్ జీ,ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు.ములుగు మండలంలో 193 ఓట్లగాను 180 మంది,వెంకటాపూర్ లో 40 మంది ఓటర్లకు గాను 35 మంది,గోవింద రావుపేట మండలంలో 108 ఓట్లకి గాను 102,తాడ్వాయి మండలంలో 65 ఓట్లు గాను 58 ఓట్లు పోలయ్యాయి. ఏటూరునాగారం మండలంలో 46 ఓట్ల గాను 44,కన్నాయిగూడెం మండలంలో 19 ఓట్లగాను 18,మంగపేట మండలంలో 95 ఓట్ల గాను 88,వాజేడు మండలంలో 33 ఓట్లకు గాను 31 ఓట్లు, వెంకటాపురం మండలంలో 29 ఓట్ల గాను 27 ఓట్లు నమోదయ్యాని జిల్లా కలెక్టర్ తెలిపారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు




**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:** వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి ,ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంమండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం వద్ద వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు చేసుకోవాలని, అవగాహన సదస్సు నిర్వహించారు. వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో గురువారం హెచ్ఐవి, ఎయిడ్స్, ఎస్టిఐ, టీబి పై కరపత్రాలతో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఎల్ డబ్ల్యు ఎస్ లలిత ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నాలుగు మార్గాల ద్వారా వ్యాప్తి చెందుతుందని 1. అలైంగిక సంబంధం, 2, అరక్షితమైన సూదులు చిరంజీవిల ద్వారా, 3,టెస్టు చేయని రక్త మార్పిడి ద్వారా,4,హెచ్ఐవి, ఎయిడ్స్ ఉన్న తల్లి ద్వారా బిడ్డకు వ్యాధి సంక్రమిస్తుందనిఅన్నారు.హెచ్ఐవి ,ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని తెలిపారు.

ఈ కార్యక్రమానికి కొత్తకొండ డాక్టర్ మౌనిక పా ల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ పై కళాజాత ప్రోగ్రాం లో వ్యాధి లక్షణాల పై పాట లు రూపంలో చెప్పడం జరిగింది. ఐ సి టి సి కౌన్సిలర్ కుమారస్వామి, సూపర్వైజర్ రాజయ్య, ఏఎన్ఎం అనిత, లింక్ వర్కర్స్ స్వప్న విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

71 శాతం పోలింగ్




**భీమదేవరపల్లి,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):**ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలుకతుర్తి సీఐ పులి రమేష్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం నిర్వహించిన ఎన్నికలలో భాగంగా మొత్తం 53మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 45 మంది తమ ఓటు హక్కును. వినియోగించుకున్నారు.అందులో38 మంది పురుష ఉపాధ్యాయులు, 07 మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు.సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 84శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్టభద్రులు మొత్తం 1364 ఓటర్లు ఉండగా పోలైన ఓట్లు 967 ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 606 మంది, 361 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు 71 శాతం ఓట్లు నమోదు అయినట్లు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎన్నికల జోనల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారిని పద్మ , నోడల్ ఆఫీసర్ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్,సీఐ రమేష్ ,ఎస్సైలు సాయిబాబు ,దివ్య , పోలీస్ సిబ్బంది,పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోళ్లకల్ శంభుని గుడిలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

* శ్రీ , శ్,శేషు నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామస్తులకు ఆటల పోటీలు..
* గెలుపొందిన వారికి ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు....



**పర్వతగిరి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలోని రోలకల్ గ్రామం శంభుని గుడి లో బుధవారం రాత్రి ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ , శ్,శేషు నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామస్తులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలలో మూడు గ్రామాలకు చెందిన యువతులు, మహిళలు అధిక సంఖ్యలో ఉత్సవంగా పాల్గొన్నారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన, ప్రథమ బహుమతులు.. మూడు దేవి, సంకినేని లలిత, మడ్డి అక్షయ, మూడు సుష్మిత, గాజుల హన్సిక, మూడు అఖిల, ద్వితీయ బహుమతిలు మడ్డి దీక్ష, మూడు అర్చన, బొమ్మెర అశ్విని, గుగులోత్ శాంతి, మడ్డి శారద, బానోత్ అనిల్ బహుమతులు శ్రీ, శ్ ,నాగపూర్ సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్ మాట్లాడుతూ శంభుని గుడి లో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన మూడు గ్రామాల ప్రజలకు,గ్రామస్తులకు, యువతి, యువకులకు, సహకరించిన రోళ్లకల్ గ్రామ గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ కి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక



* 92.63 శాతంగా పోలింగ్ నమోదు



**మంగపేట,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):**ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం మంగపేట మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మంగపేట జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 95 మంది టీచర్స్ ఓటర్లు ఉండగా అందులో 88 మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.95 మంది ఓటర్లలో 57 మంది పురుషులు,31 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు మండలంలో 92.63 శాతంగా పోలింగ్ జరిగినట్లు ఎలక్షన్ అధికారులు తెలిపారు.మంగపేట మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికను ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్,డిప్యూటీ తహశీల్దార్ మల్లేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.మంగపేట ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో మంగపేట సివిల్,సిఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27,** గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్లు తహసిల్దార్ నల్లబెల్లి హేమా తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 63లో 44 మంది ఉపాధ్యాయులకు గాను 41 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ సరళిని భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్ ఆర్డిఓ రవి డిఎస్పీ సంపత్ కుమార్ పరిశీలించారు.పోలింగ్ పూర్తి అయిన అనంతరం పోలింగ్ బూత్ కు సీజ్ చేసి వాహనంలో జిల్లా కేంద్రానికి తరలించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ల రాజు పంచాయతి కార్యదర్శి రవికుమార్ సిబ్బంది పాల్గొ న్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

* పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్



**మరిపెడ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి)**రంగల్,నల్లగొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లాలా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 49వ బూత్ లో పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది.మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 90మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అందులో 64 మంది పురుష ఉపాధ్యాయులు, 26మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు.సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 99శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కాగా మధ్యాహ్నం తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్ పోలింగ్ బూత్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. మరిపెడలో ప్రిసైడింగ్ ఆఫీసర్ తొర్రుర్ డీటీ నర్సయ్య విధులు నిర్వహించగా, డీఎస్ఓ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో పోలింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. వారి వెంట మరిపెడ ఆర్ఐ శరత్ కుమార్ ఉన్నారు.

**మెడికల్ క్యాంప్ ఏర్పాటు..**

మరిపెడ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సిరి, ఏఎన్ఎం ఝాన్సీ,ఆశ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ గురై పాడి గేదె మృతి



**చిట్యాల( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 27,** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై పాడి గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని చల్లగరిగ గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. బాధితురాలు తెలిపిన ప్రకారం చల్లగరిగ గ్రామంలోని ఇంచర్ల లక్ష్మికి చెందిన పాడి గేదె మేత కోసం గురువారం ఉదయం గ్రామ శివారులోని సామల శ్రీహరి చేను వైపు వెళుతున్న తరుణంలో అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు గల ఎర్త్ వైరుకు తాకింది. ఈ క్రమంలో ఎర్త్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేదెకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

## చర్యలు తీసుకోవాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 27,** చిట్యాల మండలం, నవాబు పేట, మొగుళ్ళపల్లి మండలం,బద్దంపల్లి గ్రామాల నడుమ చలివాగు పై బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు దాదాపు 10 కోట్ల రూపాయలతో రైతుల సంక్షేమం నిర్మించిన చెక్ డ్యామ్ ను కొందరు హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు సంబంధిత ఇరిగేషన్ పోలీస్ అధికారులు ఈ దుర్మార్గమైన చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు,మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మండల యువజన అధ్యక్షుడు తొటం నవీన్, సీనియర్ నాయకులు పంద్రాల వీరస్వామి, ఆరెపల్లి సమ్మయ్య, సోషల్ మీడియా ఇంచార్జి కూస ప్రశాంత్ రెడ్డి, ఆలేటి సురేందర్ రెడ్డి, నరిగె అశోక్, మర్రి నరేష్,నవాబుపేట్ గ్రామ అధ్యక్షుడు సాధా రాజు,వలబోజు నరేష్,వేముల అశోక్, సంపంగి శ్రీను మరియు నవాబుపేట గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో మూడు పెంకుటిల్లు దగ్ధం



(ప్రజా జ్యోతి) ఆర్ సి ఫిబ్రవరి 27బీర్కూర్. విద్యుత్ ఘాతంతో మూడు పెంకుటిల్లు దగ్ధం 50 లక్షల రూపాయలు ఆస్తి నష్టం. కామారెడ్డి జిల్లా, బీర్కూర్ మండల కేంద్రమైన బీర్కూర్ బసవేశ్వర ఆలయం సమీపంలో గల విద్యుత్ ఘాతంతో మూడు పెంకుటిల్లు ఖాళీ బూడిదయ్యాయి. పిడుగు శాంతవ్వ, పిడుగు గంగమని, పిడుగు సాయవ్వకు చెందిన మూడు ఇల్లు గురువారం ఉదయం విద్యుత్ ఘాతంతో మంటలు అంటుకొని మూడు ఇండ్లకు వ్యాపించడంతో మూడు ఇల్లు పూర్తిగా ఖాళీ బుడదయ్యాయి. ఇందులో ఐదు సిలిండర్లు ఉండడంతో వాటిని స్థానికులు గమనించి బయటపడవేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బసవేశ్వర ఆలయం లో కొనసాగుతున్న సప్త ముగింపు కార్యక్రమానికి ఇళ్లకు తాళాలు వేసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కలెక్టర్ స్పందించకపోవడం బాధాకరం

– ఏకపక్షంగా ఓట్లని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. గురువారం జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల ఓట్లను తొలగించారని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని అన్నారు,పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదు చేస్తే స్పందించిన అధికారులు,తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని కోరితే మాత్రం స్పందించలేరని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన విద్యావంతులకు ఓటు వేసే అవకాశం లేకపోవడం బాధాకరమని మండలాల్లో ఉన్న తహసిల్దార్లు ఏ ప్రాతిపదికన ఓటర్లను తొలగించారో అడిగితే కూడా చెప్పే పరిస్థితి లేదన్నారు,అవగాహన లోపంతో అర్హులైనటువంటి వారి ఓట్లను తొలగించడం అప్రజాస్వామ్యమని,దీనికి కారకులైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు. అన్ని ధ్రువీకరణ పత్రాలు అందజేసిన తర్వాతనే తుది జాబితాలోకి ఓట్లు రావడం జరిగిందని అన్నారు. పోలింగ్ బూత్ లోకి వెళ్లి అడిగితే మీ యొక్క ఓట్లు డిలీట్ కావడం జరిగిందని అన్నారు.

## మహంతేశ్వర మఠంలో ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు





ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 27 జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో మహాంతేశ్వర మల్లికార్జున స్వామి గురు మఠంలో మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో గురువారం మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సద్గురు మహాంతప్ప, బస్వ లింగప్ప మూర్తులకు శిష్యులు పూజలు చేశారు. బాజా భజంత్రీలు వేద మంత్రాలతో శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ, ఊరేగింపు పాపేశ్వర మందిరం, ఆంజనేయస్వామి మందిరం దర్శనం చేసుకుని మఠంనకు చేరుకుంది. అనంతరం మఠంలో భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. మల్లికార్జున శివాచార్యులు కత్ గాంవ్,మహాదేవ్ స్వామి, గుడిమెట్, శివానంద స్వామి చించేలి, మల్లికార్జున స్వామి కౌలాస్ వారు భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాకాంత్ దేశాయ్, వీరేశం పటేల్, మల్లప్ప పటేల్, వినయ్ పటేల్, కాశీనాథ్ సార్, గంగారాం సార్, భూంశెట్టి పటేల్, వీర్ సంగప్ప దేశాయ్, గూలే రాజప్ప, గూలే బసప్ప, సిందోల్ బసప్ప, బసప్ప స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## భజన మండలి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 27 పెద్ద కొడపగల్ మండలంలోని కాటేపల్లి గ్రామ శివాలయంలో గురువారం భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి జాగరణ నిర్వహించి తదనంతరం గురువారం ఉదయం భజనలతో హనుమాన్ ఆలయం నుంచి శివాలయానికి చేరుకొని అభిషేకాలు,అర్చనలు చేశారు. శివాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ( బాలుర ) పోలింగ్ బూత్ నెంబర్ 175 లో ఓటు హక్కు వినియోగించుకున్న కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎఎస్పీ చైతన్య రెడ్డి



కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) ఫిబ్రవరి 27. ఉమ్మడి మండలాల ఎమ్మెల్సీ సెంటర్లను ఎమ్మెల్సీ ఎలక్షన్ సందర్భంగా గురువారం కామారెడ్డి ఏ ఎస్ పి, చైతన్య రెడ్డి, మాచారెడ్డి మరియు పాల్వంచ మండలంలో ఎలక్షన్ జరుగుతున్న సెంటర్లను సందర్శించి తగు సూచనలు చేయడం జరిగింది.

### ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 27 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పిట్లం మండల కేంద్రములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోల్లింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు ఓటు వేశారు. ఆనంతరం ఓటు హక్కును కలిగిన వారు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.

### నిర్మాత కేదార్ మృతిపై అనుమానాలు

హైదరాబాద్, ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): సినీ నిర్మాత కేదార్ చుట్టూ తెలంగాణ రాజకీయం తిరుగుతోంది. దుబాయ్‌లో ఉన్న కేదార్ సెలగం శెట్టి అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. ఫిబ్రవరి 25న తన ఫ్లాట్‌లో నిద్రలోనే చనిపోయారు కేదార్. దీంతో ఆయన మృతిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. మూడు రోజులైనా కేదార్ మృతదేహం ఇండియాకు తీసుకురాలేదు. కేదార్ మృతిపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. కుటుంబ సభ్యులు కోరితే కేదార్ మృతిపై దర్యాప్తు జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇలాఉంటే.. గత ఏడా ర్యాడిసన్ డ్రగ్స్ కేసులో కేదార్ అరెస్ట్ అయ్యారు.

## జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సరళిని గురువారం కలెక్టర్ పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల 173 వ పోలింగ్ స్టేషన్ లో కలెక్టర్ తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయం పూట ఓటర్లు బారులు తీరి తమ ఓటుహక్కు వినియోగించు కుంటున్నారని తెలిపారు. అనంతరం దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓటింగ్ సరళి, ఏర్పాట్లపై ప్రిసైడింగ్, సెక్టోరల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్





నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఉదయం 8 గంటలకు ప్రారంభమై పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. పోలింగ్ పూర్తయిన అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలంలో పట్టభద్రుల పోలింగ్ 82. 8శాతం,ఉపాధ్యాయుల 95. 23 శాతం పోలింగ్ నమోదైందని,మండలంలో మొత్తం పట్టభద్రులు 350,ఉపాధ్యాయులు 21 ఓటర్లు ఉండగా అందులో పట్టభద్రలు 290,ఉపాధ్యాయులు 20 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి శ్రీహిత్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రిసెప్షన్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఎల్లారెడ్డి డిఎస్పీ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై మల్లారెడ్డి ఉన్నారు.

## భార్య కనిపించడం లేదని భర్త ఫిర్యాదు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. కామారెడ్డి పట్టణం గ్రీన్ సిటీ కాలనీలో నివాసముండే వనం సంగీత, భర్త పేరు పాపయ్య, వయసు 32 సంవత్సరాలు, అను ఆమె తేదీ 25-02-2025 నాటి రోజున, ఆమె భర్త అయిన పాపయ్య గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పట్టణ సిఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వనం పాపయ్య వారి బంధువులు చనిపోతే చావుకి వెళ్ళగా అతని భార్య సంగీత ఒక్కతే ఇంటివద్ద ఉన్నదని, తిరిగి రాత్రి 8గం.లకి చావు నుండి ఇంటికి తిరిగి వచ్చిన తన కి, ఆమె ఇంటివద్ద కనపడక పోయేసరికి, చుట్టూ ప్రక్కల వెతికి కనిపించక పోవడంతో గురువారం పీఎస్ కి వచ్చి ఆమె తప్పి పోయినట్లుగా దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈమె ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ 812686145, 8712666242 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

### ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్

– పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

– తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకొవలనీ కామారెడ్డి మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాడే వ్యక్తికి ఓటు వేయాలన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో తన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలసి వినియోగించుకున్నరు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 27 పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని గురువారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను పరిశీలించారు. ఓటు వేసే సమయంలో ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అధికారులకు అదేశించారు .ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ్, ఎంపిడిఓ లక్ష్మికాంత్ రెడ్డి ,ఎస్సై మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 27. పట్టభద్రుల ఓటు హక్కును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వా%శీ%న్ గురువారం బాలుర ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతోపాటు జిల్లా ఎస్పీ సింధు శర్మ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### అన్నదాత సుఖీభవ అంటారు! ఆయనే మాజీ జడ్పిటిసి ద్రోణవల్లి సతీష్!



(ప్రజా జ్యోతి)ఆర్ సి ఫిబ్రవరి 27 బీర్కూర్. బీర్కూర్ ఉమ్మడి మండలంలో అన్నదాత అనగానే ముందుగా గుర్తుకు వచ్చే పేరు ఆయనే మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్. బీర్కూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో జన్మించిన ద్రోణవల్లి సతీష్ రాజకీయపరంగా ఆయన స్వశక్తితో అంచలంచలుగా ఎదుగుతూ ప్రజలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా, కాదనకుండా ఆయన వంతు సహకారం అందిస్తుంటారు అదేవిధంగా బరంగి యేడిగి లో నూతనంగా నిర్మించిన శివాలయంలో గురువారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయంలో సతీష్ ,లక్ష్మి దంపతులు, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహ న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, స్వయంగా భక్తులకు వడ్డించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రైతులు భక్తులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నానని తెలిపారు.

### బీర్కూర్ పోలింగ్ సెంటర్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం!



(ప్రజా జ్యోతి) ఆర్ సి ఫిబ్రవరి 27 బిర్కుర్ కామారెడ్డి జిల్లా, బీర్కూరు మండలంలో పట్టభద్రులఎన్నికలు పోలింగ్ సెంటర్ 161లో 348 ఉండగా, పురుషులు 214 స్త్రీలు 24 మొత్తము 298 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు 85.6% కాగా, అదేవిధంగా పోలింగ్ సెంటర్ 106 లో టీచర్స్ బీర్కూరు ఓటర్లు 37 అందులో పురుషులు 28 స్త్రీలు 9 మొత్తం 37 , గ్రాడ్యుయేట్స్ టీచర్స్ కలిపి 100% ఓటర్స్ ఓట్లు వినియోగించుకున్నట్లు పోలింగ్ నిర్వహణ అధికారి తెలిపారు.

### పొదుపు చేసే వనిత -సాధిస్తుంది ఘనత





నాగిరెడ్డి పేట్(లింగంపేట్),ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): లింగంపేట్ మండలంలోని సజ్జన్ పల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఫైనాన్షియల్ ప్లానింగ్, హోం మేకర్స్ సంబంధించి హౌస్ హోల్డ్ బడ్జెట్, అకౌంట్ ఓపెనింగ్, మైక్రో సేవింగ్స్, పొదుపులు మరియు ప్రమాద నిర్వహణ,వర్కింగ్ ఉమెన్స్ వీటి పట్ల ముందు జాగ్రత్తతో వ్యవహరిస్తూ ఉండాలని అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ మహిళలు వీటి పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఎస్ ఎస్ టి కౌన్సిలర్ మన్నే కృష్ణ లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ ఫైనాన్షియల్ లిటరసీ వీక్ యొక్క ప్రత్యేకతను మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల యూనియన్ బ్యాంక్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ని మల్లన్న ఆలయంలో ఘనంగా పెద్ద పట్నం

*శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



**చేర్యాల (ప్రజాజ్యోతి):** పట్టణంలోని చిన్ని మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన పెద్ద పట్న కార్యక్రమం గురువారం ఉదయ వరకు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒగ్గు పూజారుల డమరుక నాదాల మధ్య మంత్రోచ్ఛారణతో భక్తిశ్రద్ధలతో వేసిన పెద్ద పట్నానికి వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయి మల్లన్న నామస్మరణ చేస్తూ పులకితులయ్యారు. ఈ సందర్భంగా చిన్ని మల్లన్న దేవాలయ అధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య ఆధ్వర్యంలో దేవాలయ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి కల్యాణము, అభిషేకం తో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఇప్ప కాయల మల్లేశం, ధర్మకర్తలు దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం, తవుట రవీందర్, గోనె కిషన్ రావు, మలిపెద్ది రామచంద్రం, ఇప్పకాయల రామచంద్రం, కుడిక్యాల నరేష్, వేముల పుండరీకం, మండల భాగ్య నరహరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు మహేష్, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, సిరిముల్లా పరమాత్మ, ఇప్పకాయల యాదగిరి, మలిపెద్ది వెంకటేశం, ఆడేపు యాదగిరి, కొంపెల్లి కనకయ్య, దాసరి బాలరాజు, బీర్కూరి శ్రీనివాస్, మంచాల కొండయ్య, అంబాల బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నపూజలు



**చేర్యాల,ప్రజాజ్యోతి :** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని శివలింగానికి గురువారం అన్నపూజ నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త దంపతులు శివలింగానికి పంచామృతభిషేకాలతో పాటు రుద్రాభిషేకం, బిల్వార్చన వివిధపత్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం గురించి భక్తులకు వివరించారు. చివరగా అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు అధికసంఖ్యలో అన్నపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయం



**రాయపోల్** ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి రాయపోల్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ వద్ద,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపిచాలని దుబ్బాక నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలాపురం కనకయ్య యాదవ్ రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్ ఓటర్లను కోరారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శశికాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కర్ణాకర్ కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు దయాకర్ యువజన నాయకులు దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, ఈదేశ్, నర్సింలు, స్వామి, మహేశ్ యాదవ్,ప్రశాంత్,మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మల్లన్న పెద్ద పట్నం



**కొముురవెల్లి ప్రజాజ్యోతి :** ప్రశాంతంగా ముగిసిన మల్లన్న పెద్ద పట్నం సందర్భంగా బందోబస్తు నిర్వహించిన అధికారులను సిబ్బందిని అభినందించిన హుస్నాబాద్ ఏసీపీ సతీష్ ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి మాట్లాడుతూ తోట బావి సమీపంలో పెద్ద పట్నం కార్యక్రమం బుధవారం మధ్య రాత్రి పటిష్టమైన బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. దాదాపు 30 వేల మంది భక్తులు పాల్గొనడం జరిగిందన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.ఈ బందోబస్తు కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, చేర్యాల సిఐ శ్రీను, కొమరవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నిరేష్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా కొమురవెల్లి మల్లన్న పెద్ద పట్నం

* మల్లన్న నామస్మరణతో మల్లన్న ఆలయ ప్రాంగణం
* తోటబావి ప్రాంగణం అంత బండారి మయం







**చేర్యాల (కొమురవెల్లి) ప్రజాజ్యోతి:** మహా శివరాత్రి సందర్భంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ తోటబావి వద్ద పెద్ద పట్నం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పంచ రంగులతో 41వరుసలతో పెద్ద పట్నాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఆలయ ఒగ్గు పూజారులు. లింగోద్భవ కాలంలో స్వామివారి గర్భాలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహా శివరాత్రి సందర్భంగా ఆలయ తోటబావి వద్ద పెద్ద పట్నం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఆలయ అధికారులు.అర్ధరాత్రి సమయంలో ఆలయ తోటబావి వద్ద స్థానిక ఒగ్గు పూజారులు మూడు గంటలకు పైగా అత్యంత భక్తి శ్రద్ధలతో మల్లన్నకు పంచ రంగులతో 41వరుసలతో పెద్ద పట్నాన్ని రచించారు.మొదటగా ఒగ్గు పూజారులు పట్నం వేసే ప్రదేశంలో సుంకు పట్టి గొంగళిలో బియ్యం పోసి,స్వామివారు ధరించే డమరుకం,త్రిశూలం నెలకొల్పి పంచ రంగులతో పెద్ద పట్నాన్ని రచించి పట్నం మధ్యలో నిమ్మకాయలతో చిత్రకన్ను నెలకొల్పి 41వరుసలతో పెద్ద పట్నాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.పట్నానికి అష్ట దిక్కుల నిమ్మకాయలు, గుమ్మడి కాయలతో బలిహరణ చేసి పట్నం పైకి ఆవహానం చేస్తారు.ఒగ్గు పూజారులు బోనాలు సమర్పించిన అనంతరం వీరశైవ అర్చకులు గర్భాలయం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి పసుపుతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ విగ్రహాలతో పట్నాన్ని దాటారు.అనంతరం పెద్ద పట్నాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో వచ్చిన భక్తులు,శివసత్తులు పట్నాన్ని తొక్కుతూ తన్మయత్వం పొందారు.దీంతో ఒక్కసారిగా ఆలయ పరిసరాలు మల్లన్న నామస్మరణతో మార్మోగాయి.కోరమీసాల కొమురవెల్లి మల్లన్న పెద్ద పట్నం కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, శివసత్తులు పెద్ద పట్నం తొక్కేందుకు పోటీపడ్డారు. కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున నిర్వహించిన ప్రధాన ఘట్టం పెద్దపట్నంతో ముగిసింది.ముందుగా ఆలయ పూజారులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులకు అనుమతించడంతో ఒక్కసారిగా పట్నంలోకి దూసుకొచ్చారు. కొంత మంది భక్తులు బారిగేడ్ ల పై నుండి దూకె క్రమంలో అక్కడ కొద్దిసేపటి వరకు తోపులాట జరిగింది. అప్రమత్తమైన పోలీసులు స్వల్ప లాఠీ చార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పట్నం దాటుతూ బండారు తీసుకెళ్లేందుకు భక్తులు పోటీ పడ్డారు.పెద్ద పట్నం వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 350 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# నివాస పెంకుటిల్లు దగ్ధం





* భారీగా ఆస్తి నష్టం
* నగదు బట్టలు సామాగ్రి దగ్ధం
* రోడ్డునపడ్డ నీరు పేద కుటుంబం

**రాయపోల్** ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి: విద్యుత్ ప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని పెద్ద ఆరేపల్లి గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కోంపల్లి శంకరయ్య.భార్య లలితతో పాటు శివరాత్రి పండుగ దినోత్సవం సందర్భంగా రాత్రి ఇంట్లో దేవతలకు దీపం వెలిగించి ఇంటి బయట ఉన్నారు. కాగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వారు బయటకు పరుగులు తీశారు. కండ్ల ముందే తన సొంత ఇల్లు ఖాళీ బూడిది కావడం పట్ల పండుగ పూట విషాదం నింపింది. రెక్కడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబం ఇల్లు దగ్ధమవడంతో నీడ కోల్పోయి రోడ్డున పడింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం కంట నీరు పెట్టుకుంది. ప్రమాదంలో బట్టలు సామాగ్రి నగదు వ్యవసాయ పనిముట్లు బంగారం ఇంటి సామాగ్రి తదితర సామాగ్రి ఖాళీ బూడిది కావడంతో భార్యాభర్తలు కంటనీరు పెట్టుకొని తీవ్రవిషాదం నెలకొన్నదిగ్రామస్తులను తీవ్రంగా కలిసి వేచింది. ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మాజీ సర్పంచ్ మల్లా గౌడ్ పేర్కొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండం వనిత



**చిన్నకోడూరు** ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిన్నకోడూరు మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోని పోలింగుకేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకున్న చిన్నకోడూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండం వనిత రవీందర్ రెడ్డిలు. పట్టభద్రులందరూ తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని మంచి పౌరులుగా నిలవాలని వారు సందర్భంగా తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ



**చిన్నకోడూర్,** ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలోని ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ .గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర చైర్మన్ శ్రీహరి యాదవ్ .మాజీ సర్పంచులు ఉమేష్ చంద్ర .పద్మ గోవింద గిరి స్వామి యాదవ్ .మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్. పట్టభద్రులు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచి పౌరులుగా నిలవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# పండగపూట అంగన్వాడీల పస్తులు

* ధర్నా చేస్తే తప్ప వేతనాలు ఇవ్వరా
* రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు ధర్నా
* రేపటి లోగా ఒక నెల వేతనం ఇస్తామన్నా అధికారులు
* రెండు నెలల జీతాలు ఇవ్వకుంటే ఆందోళన ఉధృతం
* సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్




**జహీరాబాద్,** ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ ప్రాజెక్టులో అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు వేతనం రాకపోవడంతో పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని శివరాత్రి పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తక్షణమే వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం పండగ పూట అంగన్వాడీల రెండు నెలల వేత నాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీడీపీఓ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాజెక్టు పట్ల అధికారులకు ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వివరించడం జహీరాబాద్లో మాత్రం రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఐఎఫ్ఎస్సి కోడ్ పేరుతో నెలల తరబడి నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. రెండు నెలలుగా వేతనం రాకపోవడంతో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పెద్ద ఎత్తున ఇబ్బందులు గురవుతున్నారని పెద్ద పండుగ అయిన శివరాత్రికి కూడా వేతనం ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. మహిళా కార్మికుల్ని పస్తులు ఉంచడం సరైన పద్ధతి కాదని, తక్షణమే అధికారులు వేతనం ఇప్పించా లని, లేని పక్షంలో ఆందోళన ఉధృతంగా చేపడుతామని అన్నారు. ధర్నా చేస్తే తప్ప జహీరాబాద్ ప్రాజెక్టులో వేతనం వచ్చే పరిస్థితి లేదని ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. రేపటి లోగా డిసెంబర్ నెల జీతాలు ఇస్తామని జనవరి నెల త్వరలో వస్తాయని చెప్పడం తో వాగ్వాదానికి దిగటం జరిగింది. రెండు నెలల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. డైరెక్టర్ కార్యాలయ అధికారులతో సిడిపిఓ అంజమ్మ గారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు గౌరమ్మ నాగమణి బాలమణి విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేతకి దేవాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

* ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



**జహీరాబాద్,** ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతిన్యూస్) మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో శివాలయాల్లో శివనామ స్మరణ మారు మోగింది. బుధవారం నుండే ప్రజలు పెద్ద ఎత్తున మంగళ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి సంగమేశ్వర దర్శనానికి పోటెత్తారు. హర హర శంభో అంటూ భక్తులు శివ నామాన్ని పదేపదే స్మరించారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజిక వేత్తలు పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివాలయాల్లో గురువారం తెల్లవారుజాము వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని జాగారాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. ప్రజలకు తీర్థప్రసా దాలను కందలను కొందరు పంచారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివునికి పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకున్నారు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయంలో ఉన్న శివలింగా నికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించు కున్న యువనాయకుడు

*తెలుగుపాండు ముదిరాజ్.



**జహీరాబాద్,** ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )ఝరాసంగం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఝరాసంగం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వారు ఓటు వేశారు. అనంతరం తెలుగు పాండు ముదిరాజ్ మాట్లాడుతూ.. "ఓటు వేయడం మన బాధ్యత. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది పెద్ద ఆయుధం. అందరూ బాధ్యతతో ఓటు వేయాల్సిన అవసరం ఉంది. ఓటు వేస్తేనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి నాంది పలుకుతాం" అని తెలిపారు. విద్యార్థులు రవి మహేష్ రెడ్డి, కుమార్, చంద్రశేఖర్ శ్రీశైలం యాదయ్య శ్యామ్ రావు ఓటు హక్కు వినియోగించు కున్నరు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**రాయపోల్** ఫిబ్రవరి 27 మెదక్, కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలపోలింగ్ బూత్ లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం మందకోడిగా మొదలైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఉపందుకుంది. ఈ ఎన్నిక బీజేపీ, కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎన్నికలను ప్రతిష్టత్మాకంగా తీసుకోవడంతో పోరు రసవత్తంగా మారింది. ముఖ్యంగా యువత, నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనున్నారు. కాగా గతంలో కంటే ఈ ఎన్నికల్లో యువత భారీగా తరలి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా రాయపోల్ మండలంలో పట్టబద్రులు 506 మంది ఉండగా 414 పట్టభద్రులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ 19 ఓట్లు ఉండగా 17 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ షేక్ లతీఫ్. ఎస్సై విక్కుర్తి రఘుపతి. పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి 53వ కళ్యాణ మహోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమగల్ హయత్ నగర్ శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు కనుల పండుగ నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తుల కోసం ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం భజనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పిసాటి సత్తిరెడ్డి మాట్లాడుతూ గత 52 సంవత్సరాలుగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని,కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి శ్రీనివాస్, సెక్రటరీ బండారి స్వామి, జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి లింగాచారి, కోశాధికారి కళ్లెం పద్మా రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప మైనారిటీ సోదరులు 1వ తేదీన రంజాన్ పండుగ మొదలవుతున్న సందర్భంగా మస్జీద్ అభివృద్ధి కొరకు ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు అనంతరం హన్మంతన్న సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారం కోసం, మస్జీద్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్ . ఎం.సి మైనారిటీ అధ్యక్షులు అంజాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి 54వ బ్రహ్మోత్సవాల జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దేవాదాయ శాఖ అభివృద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నియోజవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. నియోజకవర్గంలో ఆయా దేవస్థానాలలో బోనాలు, జాతర మహోత్సవ కార్యక్రమాలు చూస్తే చాలా సంతోషమేసిందన్నారు. శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,బండి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు జి.జీతయ్య, ప్రధాన కార్యదర్శి జి.బాలప్ప, ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, బాల మల్లేష్, వెంకటేష్, ఎల్లప్ప, శ్రావణ్ కుమార్, పులి సందీప్ గౌడ్ పాటు తదితరులు పాల్గొన్నారు..

## సోమేశ్వర దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలోని సోమేశ్వర స్వామి దేవాలయములో నిర్వహించిన మహాశివరాత్రి పూజలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. అనంతరం సాయిబాబా ని దేవస్థానం కార్య నిర్వాహకులు శాలువాతో సత్కరించరు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా కుమిరిశెట్టి సాయిబాబా చేయించే అన్నదాన ఈ సంవత్సరం కూడా 1500 భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా స్వయంగా గుడికి వచ్చిన భక్తులకు ఆయన వడ్డించరు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సోమేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి విజయ భారతి, ఆలయ అర్చకులు సంగమేష్ మరియు చెన్నం రాజు, భిక్షపతి, యాదగిరి,నారాయణ, నరేష్ సింగ్, విజయందర్ రెడ్డి, గిరి, శివ కుమార్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, సందీప్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా వివిధ శివాలయాలను దర్శించుకున్న. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామా రంలో గల మహాశివరాత్రి సందర్భంగా వివిధ శివాలయా లను దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పూజలు చేసిన అనంతరం సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో దండే రాజు మరలింగ పవన్ హర్భజన్ సింగ్ మహేష్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగినది.

## నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో... నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ప్రాముఖ్యతగల వృత్తి కోర్సులపై అవగాహన



**పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం (పియంకెకె) పరిగి బ్రాంచ్‌లో నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఎస్ డి సి) నిర్వహిస్తున్న"కౌశల్ సంగమ్" పై ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు అలాగే ప్రాముఖ్యతగల వృత్తి కోర్సుల గురించి అవగాహన కల్పించారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా యువతకు దేశీయతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు, నమ్మకమైన, ధృవీకరించిన ఉద్యోగాలు, సులభమైన దరఖాస్తు ప్రక్రియ తాజా ఉద్యోగ సమాచారం వంటి ప్రయోజనాలు లభిస్తాయి అని తెలియచేసారు.

ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి www.nsdcjobx.com వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని, లేదా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలని తెలిపారు. మీ భవిష్యత్తును మెరుగుపరుచుకోండి-"కౌశల్ సంగమ్"లో మీ ఉద్యోగ అవకాశాన్ని కనుగొనండి! అని సూచించారు. ఈ సందర్భంగా, నిపుణులైన ఉపాధ్యాయులు అలాగే ప్రేరణాత్మక వక్తలు ప్రాముఖ్యతగల విషయాలపై మాట్లాడి, విద్యార్థులకు వృత్తిపరమైన మార్గదర్శకత అందించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయుక్తమయ్యే అవకాశాలను అందించడంలో ముఖ్యపాత్ర పోషించనుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పియంకెకె పరిగి సెంటర్ మేనేజర్ వినయ్, పల్లవి కాలేజీ ప్రిన్సిపల్ తేజ తోపాటు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9059481494 సంప్రదించాలని కోరారు.

## వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం





- భజన కీర్తనల మధ్య పల్లకి సేవ
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- భక్తులకు నిత్య అన్నదానంతో
- సంతోషం వ్యక్తం చేసిన భక్తులు

**తాండూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం అంతారం తాండ లోని భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవస్థానంలో గురువారం రోజు పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. భూకైలాస్ వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్తలు శంకర్ నాయక్ పవర్, వాసు నాయక్ పవర్ లా కుటుంబ సమక్షంలో పూజారుల భజన కీర్తనలు ఆటపాటల మధ్య పల్లకి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పల్లకి సేవా కార్యక్రమం వాసు పవర్ నాయక్ నివాసం నుండి దేవాలయం వరకు ఆహ్లాదకరంగా పల్లకి సేవా ఊరేగింపు కొనసాగింది. అనంతరం హోమం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి నైవిద్యాలు సమర్పించి వేద మంత్రాల సాక్షిగా కళ్యాణోత్సవం వేడుక నిర్వహించారు. ఇట్టి కళ్యాణోత్సవ వేడుకలకు సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. శివరాత్రి ఉపవాస దీక్షలు సైతం విరమించి భక్తులు ఆలయ ప్రాంగణంలోని నీటికొలనులో స్నానాలు ఆచరించి స్వామివారికి పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి ఉపవాస దీక్షల లోనే ఆలయం వద్ద నిర్వహించిన అగ్ని గుండా ప్రవేశంలో నిప్పుల మధ్య నడిచి నా వసపవర్ నాయక్. ఇట్టి వేడుకలలో గ్రామస్తులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## జీవన్గిలోఘనంగా అగ్నిగుండం మహోత్సవం





**బషీరాబాద్ ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో జీవన్గి గ్రామంలో శ్రీ మహాదేవలింగేశ్వర జాతర ఉత్సవాల, సందర్భంగా గ్రామంలో పల్లకి సేవతో వాడవాడల తిరుగుతూ ఉదయం 5 గంటల సమయంలో మహాదేవుని దేవాలయానికి చేరుకుని అగ్నిగుండ మహోత్సవం అయ్యవారు పూజా కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం పల్లకి సేవతో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, శివ భక్తులు, భారీ ఎత్తున యువత మహిళలు పల్లకి సేవతో అయ్యవారితోనే భక్తులు అగ్నిగుండంలో నడుచుకుంటూ ఓం నమశ్శివాయ అంటూ శివ నామంతో అగ్ని గుండాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిగురాళ్లపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ ఎంపీ కరీం



**పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం పరిగి మండలంలోని చిగురాళ్లపల్లి గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీ కరీం సందర్శించారు. దీనిలో భాగంగా పంచాయతీలో గ్రామ ప్రజలందరూ మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యంగా వుండాలని, ఆరుబయట మలమూత్ర విసర్జన చేయడం ద్వారా అనేక రోగాలు రావడం జరుగుతుందని తెలిపారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. గ్రామంలో అందరూ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.

వేసవి కాలందృష్టా ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలియజేశారు. గ్రామంలో నర్సరీ, పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సరఫరా పనులను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ యువ నాయకులు సలీమ్, జంగయ్య, పంచాయతీ కార్యదర్శి సుమిత్ర, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న తహశీల్దార్ వెంకటేష్





**బషీరాబాద్ ఫిబ్రవరి 27ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గురువారం రోజు ప్రత్యేక పూజలో తాసిల్దార్ వెంకటేష్, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో తాసిల్దార్ వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశంకు ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ శ్రీ మాదేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మండల ప్రజలు ఉండాలని మహాదేవపును కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్ కుమార్, నగేష్, ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సహాయ పరికరాల కోసం అంచనా శిబిరం

**అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో మార్చి 03 నుండి నుండి మార్చి 05 వరకు 3 రోజుల పాటు దివ్యాంగుల అంచనా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ ధర్మ విద్యాలయం శిబిరానికి ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. భారత ప్రభుత్వ ఎడిఐపీ పథకం కింద గుర్తించబడిన, అరత కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయాలు, ఉప కరణాలను అందించడం కోసం వికారాబాద్ జిల్లాలో భారత ప్రభుత్వ ఎడిఐపి పథకం కింద దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటరైజ్డ్ ట్రైసైకిల్స్, హ్యాండ్ ప్రొపెల్డ్ ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, హియరింగ్ ఎయిడ్స్ వంటి సహాయక పరికరాలను సూచించడానికి 03 రోజుల శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది కావున పైన పేర్కొన్న తేదీలలో ఆసక్తి గల దివ్యాంగులు శిబిరాలకు హాజరు కావాలన్నారు. వైకల్య ధృవీకరణ పత్రం అన్ని సహాయాలు, ఉపకరణాలకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి కలిగి ఉండాలని, సంబంధిత దివ్యాంగ కాబోయే లబ్దిదారుడు లేదా వారి సంరక్షకుల అన్ని వనరుల నుండి నెలవారీ ఆదాయం 22,500 రూపాయలు లేదా అంతకంటే తక్కువ ఉన్నట్లు చూపించే ఆదాయ రుజువు కాపీ కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం అధికారి, ఎమ్మెల్యే, ఎంపీ ధ్రువీకరణ లేదా బిపిఎల్ రేషన్ కార్డ్ లేదా దివ్యాంగ పెన్షన్ రుజువు ద్వారా జారీ చేయబడి ఉండాలని తెలిపారు. దివ్యాంగ జన ఆధార్ కార్డు కాపీ. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కలిగి ఉండాలని ఆమె తెలిపారు. సమాచారం నిమిత్తం 8179432874 ఫోన్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా అసిస్టెంట్ కలెక్టర్ తెలిపారు. ఇది సదరం క్యాంపు కాదని, ఇక్కడ ఎటువంటి సర్టిఫికెట్స్ ఇవ్వబడవు. సర్టిఫికెట్స్ ఉన్నవారికి ఉచితంగా సహాయాలు అందించడానికి రిజిస్ట్రేషన్ చేసే క్యాంపుగా గుర్తించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిల్లల చదువులకు చేయూత అందంచిన లయన్స్ క్లబ్




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** విద్యలో రాణిస్తున్న చిన్నారుల చదువులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హోపే రూ.20 వేల రూపాయల చేయూత అందించింది. చంద నగర్‌కి చెందిన నసీమ కు చెందినకి ఇద్దరు చిన్నారులు స్థానిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. విద్యలో రాణిస్తున్న చిన్నారులకు లైన్స్ క్లబ్ హైదరాబాద్ హోప్ చేయత అందించింది. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... చదువులో రాణిస్తున్న చిన్నారులకు తమ క్లబ్ చేయూత అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మధుసూదన రెడ్డి, శాంతి భూషణ్ రెడ్డి, మారం ప్రసాద్, సింగదసరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దరువు అంజన్న మాతృ మూర్తికి నివాళులు

- అంతక్రియలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, కళాకారులు, జర్నలిస్టు





**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** కవి,గాయకులు, ఉస్మానియా విద్యార్థి నాయకుడు దరువు అంజన్న మాతృ మూర్తి కమ్మరి లలిత అమ్మ గత 2 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ గాజుల రామారం డివిజన్ ద్వారాకనగర్ లో వారి నివాసంలో బుదవారం మృతి చెందారు. అంతక్రియల్లో పలువురు ప్రముఖులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ,తెలంగాణ క్రాంతి దళ్ అధ్యక్షుడు పృథ్విరాజ్, జర్నలిస్ట్ నాయకులు ఇస్మాయిల్, దరువు ఎల్లయ్య, వరంగల్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.వై.గిరి, కాళోజి టీవీ చైర్మెన్ శ్రీనివాస్,ఆర్ టీవీ ఇంచార్జి ముషం శ్రీనివాస్,శివపల్లి రాజేశం,మోహన్ బైరాగి,తదితర కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కవులు, కళాకారులు, జర్నలిస్ట్ లు పలువురు మేధావులు అంతక్రియల్లో పాల్గొని పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు.అనంతరం దరువు అంజన్న కు మనో ధైర్యాన్ని ఇచ్చి చితికి నిప్పంటించేవరకు ఉండి అంత క్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు.ఈ అంత క్రియలు గాజులరామరం డివిజన్ ఎచ్.ఏ.ఎల్ కాలనీ హిందూ శ్మశాన వాటికలో జరిగాయి.

## శివాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న యువజన నాయకులు కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** మహాశివరాత్రి వేడుకలు పురస్కరించుకొని జగద్గిరిగుట్టడివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ శివాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న యువజన నాయకులు కొలుకుల జైహింద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు, అభినందనలు తెలియజేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాబు గౌడ్ .. ప్రవీణ్ చారి . సిద్ధారెడ్డి హనుమంత్ రెడ్డి ఆంజనేయులు రవి చారి. రాజు లక్ష్మణ్. విగ్నేష్. మైలారం రాజు. తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా అన్నప్రసాద వితరణలో మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించడం జరిగింది. అనంతరం మహా శివరాత్రి సందర్భంగా స్థానిక డివిజన్ వాసులు అభిషేక్, సంతోష్, చంద్రశేఖర్, నాగేశ్వరావు, వెంకటరత్నం, రామలింగం, అనిల్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్.మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షను విరమించిన భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని తెలియజేస్తూ అన్నదాన నిర్వాహకులకు అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు అధ్యక్షులు సుబ్బారెడ్డి, వెంకటేష్, బట్ట మురళీ, గాలి శ్రీనివాస్, గోల్కొండ శ్రీను,లడ్డు,చందు,ఫేస్ 3 ప్రెసిడెంట్ సి.హెచ్. మహేష్, యువ నాయకులు, మహిళా నాయకులు,స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను అందజేసిన ఎస్ఐ నారాయణ




**రాయికోడ్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** పోగొట్టుకున్న సెల్ ఫోన్ గురువారం ఎస్ఐ నారాయణ బాధితుని సోదరుడికి అందజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాయికోడ్ గ్రామానికి చెందిన రాగిచెట్టుకింది యాదుల్ 2023 సంవత్సరంలో సెల్ఫోన్ పోగొట్టుకొని, మరుసటి రోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సి ఈ ఐ ఆర్ ద్వారా ఫోన్ ట్రేస్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సెల్ ఫోను అందజేశారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ ను వెతికి అందజేసిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్, తుకారాం, తదితరులు ఉన్నారు.

## 191 ఎన్టీఆర్ నగర్ శివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీ నాయక్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 191ఎన్టీఆర్ నగర్ కాలనీలో మహా శివరాత్రి సందర్భంగా ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మరియు కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన శాసన సభ్యులు సంజయ్ కుమార్

జగిత్యాల,ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి).
10 రోజుల్లో లబ్ధిదారులకు మంజూరైన డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,నీళ్ళ వసతి పనులపూర్తి.అభివృద్ధి నిరంతర ప్రక్రియ,ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి.ప్రజల సహకారం తో పట్టణం







అభివృద్ధి.డబల్ బెడ్ రూం కాలనీలో వెలసిన శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల లో వెలసిన శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనంతరం జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,నీళ్ళ సదుపాయం వివిధ అభివృద్ధి పనులను పట్టణ నాయకులతో కలిసి పరిశీలించి,పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, క్యాదాసు నాగయ్య,పంబాల రాంకుమార్,ఓద్ది రామ్మోహన్రావు, దాసరి ప్రవీణ్ , కూతురు రాజేష్, జుంబర్తి రాజకుమార్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 27,(ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కేంద్రంలో పురాణీపెట్ హై స్కూల్ లో పోలింగ్ స్టేషన్ నం.189 లో ఎమ్మెల్సీ




ఎన్నికల్లో భాగంగా తన ఓటు హక్కును వినియోగించుకున్న జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్.వెంట నాయకులు చేట్పల్లి సుధాకర్,ప్రభాత్ సింగ్ ఠాగూర్, తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 27,(ప్రజాజ్యోతి).
జగిత్యాల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నం. 188 లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు



తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

## నేడు అంటరానితనం నిర్మూలన కార్యక్రమం

### తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు

కాల్వ శ్రీరాంపూర్,( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో ఈనెల 28 శుక్రవారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు దళిత సంఘాల నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.



## ఓటర్లకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27:
గురువారం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు వేసవికాలం దృశ్య ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ను పర్యవేక్షించారు ఈయన వెంట మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తదితరులు ఉన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు



# ప్రతి ఓటర్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.. పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 27:
జిల్లాలో జరుగుతున్న పట్టభద్రులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ శాసన మండలి లో గ్రాడ్యుయేట్స్, టీచర్స్ స్థానాల కోసం ఈ రోజు ఎన్నికల పోలింగ్ జరుగుతుందని , 36 పోలింగ్ కేంద్రాలలో గ్రాడ్యుయేట్స్, 14 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కు వినియోగిస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు 31 వేల గ్రాడ్యుయేట్ ఓటర్స్, 1100 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, 7 రూట్ లలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రతి దగ్గర జిల్లాలో పోలింగ్ సకాలంలో ప్రారంభమైందని, సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, ఉదయం




10 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 1467 మంది, మహిళలు 621 మొత్తం 2088 మంది ఓటర్లు అనగా 6.73 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 100 మంది, మహిళలు 52 మొత్తం 152 మంది ఓటర్లు అనగా 13.68 శాతం పోలింగ్ జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు కట్టు దిట్టంగా చేశామని



అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లంతా పోలింగ్ లో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా

**మధ్యాహ్నం 12 గంటల వరకు 20.88% పట్టభద్రులు, 47.25% ఉపాధ్యాయుల పోలింగ్ నిర్వహణ**

**పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27:
శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ జిల్లాలో సజావుగా జరుగుతుందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా




అన్నారు గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ, జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుందని సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 3982 మంది, మహిళలు 2501 మొత్తం 6483 మంది ఓటర్లు అనగా 20.88 శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 313 మంది, మహిళలు 211 మొత్తం 525 మంది ఓటర్లు అనగా 47.25 శాతం పోలింగ్ జరిగిందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ రామచందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 4వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బేస్బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27: ఈనెల 21వ తేదీన కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బేస్బాల్ సబ్ జూనియర్స్ పోటీలలో



అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 27వ తేదీ నుండి మార్చి 2 వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఆర్షిద్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ తోపాటు ప్రధానోపాధ్యాయులు హకీం ఖాన్ విద్యార్థిని అభినందించారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 27:
రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం






పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, గోదావరిఖని లోని సే క్రెడ్ హార్ట్ స్కూల్ మరియు మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ శ ఎం. శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ జరిగిందన్నారు. . ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు , భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు ఉన్నారు.

## ప్రతి ఓటర్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలి

### పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి 27:
పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును



తప్పనిసరిగా వినియోగించుకోవాలని. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గురువారం రోజున పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి, సుల్తానాబాద్,ఎలిగేడు, జూలపల్లి పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ధర తగ్గించండి

### సింగరేణి సిఅండ్ఎండి కు వినియోగదారులు వినతి

గోదావరిఖని , ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):
చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధరను తగ్గించాలని విద్యుత్తేతర బొగ్గు వినియోగదారులు విజ్ఞప్తి చేశారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు,క్వాలిటీ జీఎంలు,క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశానికి దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొగ్గు వినియోగదారులు సంస్థ




చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు.సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నామని,తమపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా తమకు ముఖ్యమేనని వినతి పత్రం లో తెలిపారు.సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని తమకు లేదని స్పష్టం చేశారు.బొగ్గు ఆధారిత సిమెంటు,స్పాంజ్, ఐరన్,సిరామిక్స్,ఫార్మా వంటి పరిశ్రమలు ప్రస్తుత క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,తమ పరిశ్రమల మనుగడ,తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వివరించారు.గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉ ఒదన్నారు.రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు.పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని,సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియాతో పాటు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని గుర్తు చేశారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు.బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని వారు తేల్చి చెప్పారు.బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు.నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను,సింగరేణి మార్కెట్ ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు.త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్),ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్,ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు,డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ,అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి, నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్,అల్ట్రా టెక్ సిమెంట్,దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):
పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.గురువారం రామగుండం నియోజకవర్గంలో పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరిఖని,రామగుండం,పెద్దంపేట్,బసంత్ నగర్,పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు కొవ్వు చేయించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి హాస్పిటల్ లో డైరెక్ట్ హైద్రాబాద్ రెఫరల్

–ఫలించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి

ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:



సింగరేణి వైద్యశాలలో చికిత్స పందుతున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన విద్యం నిమిత్తం డైరెక్ట్ హైద్రాబాద్ రెఫరల్ చేయడం జరుగుతుందని, ఈ విషయంపై ఐఎన్టియుసి సెక్రెటరీ బి. జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలించిందనిసింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ అత్యవసరంగా హాస్పిటల్ చేరిన ఉద్యోగి, కుటుంబ సభ్యులు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కు రెఫరల్ చేయాలంటే ఉద్యోగి పనిచేసే వద్ద నుండి రెఫరల్ ఫోటోలతో కూడిన అప్లికేషన్ పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావడంలో ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్ లో రోగి ఆరోగ్యం విషమంగా మారి ప్రాణాలను సైతం కొల్పోతున్నందున ఈ పరిస్థితి మారాలని జనక్ ప్రసాద్ సంస్థ సి అండ్ యండి, డైరెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. పేపర్లతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశానికి కృషిచేసిన ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి సి అండ్ యండిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అన్నదానం ఎంతో పవిత్రమైంది

ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:

అన్నదానం చేయటం ఎంతో పవిత్రమైందని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ అన్నారు. గురువారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందులో పాడు చెరువు కట్ట సమీపంలోని పెద్దమ్మ



తల్లి, శివాలయం గుడి సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు వంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఉపవాసంతో శివరాత్రి జాగారణ చేసిన భక్తుల కోసం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. చాలా సంవత్సరాల నుండి కొనసాగిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమాన్ని మున్ముందు కూడా కొనసాగించాలని కోరారు. తమకు సహాయ సహకారాలు అందించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముద్రగడ వంశీ కి ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, ఆలయాల కమిటీ సభ్యులు గుల్ల మొగిలి, వెంకటేష్, శీను, ప్రవీణ్, లక్ష్మణ్, దినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యక్రమం

టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి :

కోయగూడెం ఓసి లో ఎలక్ట్రిషన్ ల పదవి విరమణ గురువారం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పివో కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది.వారికీ పిఓ, మేనేజర్ లు పూలమాల,శాలువలతో సత్కరించి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్స్



గా భద్రతతో కోయగూడెం ఓపెన్ కాస్ట్ కు వారు చేసిన సేవలను మరువలేనివని వారు కొనియాడారు. వృత్తిలో క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని,ప్రతి ఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి జీవితంలో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.అనంతరం గజ మాలలతో ఘనంగా సత్కరించి సన్మానించిన ఎలక్ట్రిషన్ సిబ్బంది. వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు, కుటుంబ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సవోరాబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగశేషు, ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ అశోక్ కుమార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సర్వర్, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ భూక్యా నాగేశ్వరావు,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బాసు, సూరి, చారి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యన్.యమ్.డీ.సీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నిరసన

పాల్వంచ, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం లోని సిల్ యూనిట్ యన్.యమ్.డీ.సీ ప్రధాన గేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన వివిధ కార్మిక సంఘాలు.నల్ల బ్యాడ్జీల ధరించి,నిరసన చేపట్టిన కార్మిక సంఘాలు.ఈ సుదీర్ఘంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పాల్వంచ యూనిట్ ను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు,పే రివిజన్ కోసం నిరసన కార్యక్రమం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన,పే రివిజన్ వెంటనే ప్రకటించాలి,జనవరి లో స్ట్రైక్ నోటీస్ ఇచ్చి నెల రోజుల దాటిన యాజమాన్యం స్పందించకపోవడం,ఈ కార్యక్రమంలో ఇంటుక్ నాయకులు అధ్యక్షుడు కోటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి బాణోత్ బాలు నాయక్,వైస్ ప్రెసిడెంట్ భద్రం, సెక్రటరీ అగరత్తయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, లాలేంధర్,లక్ష్మణ్, మహిళా కార్మిక సంఘం నాయకురాల్లు రుక్యా,శీనమ్మ,సీఐటీయూ నాయకులు ఉపేష్, పాల్గొన్నారు.



# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న - న్యాయమూర్తి జి. భానుమతి

పాల్వంచ, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ):





అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, న్యాయమూర్తి జి. భానుమతి అన్నారు. గురువారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి జి. భానుమతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మేలని, అలాంటిది ప్రతియేటా శివరాత్రి అనంతరం వనమా కాలనీలోని శివాలయంలో వందలాది మందికి అన్నదానం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని తెలిపారు,ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్, వనమా కాలనీ శివాలయం కమిటీ బాధ్యులు ఏ. వి. రాఘవ, జె. రమణ, పావురాల ప్రసాద్, ఎం. సంతోష్, ఓంకారం వంశి వర్ధన్ రాజు,జడ్డు అప్పలనాయుడు, రౌతు చిమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి గెలుపు ఖాయం

టేకులపల్లి, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:

నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ




అభ్యర్థి అలుగువెల్లి నర్సిరెడ్డి గెలుపు ఖాయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. గురువారం టేకులపల్లిలో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నుఅభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుగుబెల్లి నర్సిరెడ్డి గత ఆరు సంవత్సరాలలో ఉపాధ్యాయుల, సిఆర్టిల, అధ్యాపకుల, లెక్చరర్ల సంక్షేమం కోసం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేశారు. కనుక ఓటర్లందరూ నమ్మకంతో ఓటు వేశారని,భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం అధ్యాపక, ఉపాధ్యాయుల సంక్షేమ కోసం కృషి చేస్తారని అని తెలిపారు. ఉద్యమ సంఘాలైన టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ నర్సిరెడ్డి గెలుపు కోసం నిస్వార్ధంగా కృషి చేశారని వారు తెలిపారు. వారందరి నమ్మకాలను నిలబెడతారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కిషోర్ సింగ్,జిల్లా ఉపాధ్యక్షురాలు వి.వరలక్ష్మి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మాన్సింగ్, డి.హరి కుమార్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రామరాజు,రేపాకుల శ్రీనివాస్,ఎండి.మౌలానా, టి.బిక్షమయ్య, వి.కాంతారావు, గుమ్మడి కృష్ణవేణి, మంజీలాల్, బి.వీరన్న, కడుదుల వీరన్న ఈసం నరసింహారావు పాల్గొన్నారు.

# అటవీ సంపదను కాపాడుకోవాలి

- విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి
- గుత్తి కోయల అభివృద్ధి కొరకు నిత్యం కృషి
- పునుకోడు చిలక కోయ గ్రామాలను సందర్శించిన
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

లక్ష్మీదేవి పల్లి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి:

లక్ష్మీదేవి పల్లి మండలం పునుకోడు చెలక గ్రామపంచాయతీ పరిధిలోని చింతల మేది, మద్ది గుంపు గుత్తి కోయ ఆవాసాలలో గుత్తి కోయిల జీవనస్థితిగతులను అందుతున్న మౌలిక వసతుల గురించి





తెలుసుకునుటకు గురువారం జిల్లా కలెక్టర్ మండలంలో పర్యటించారు.పర్యటనలో భాగంగా కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తో కలసి గుత్తి కోయల ఆవాసాలకు ద్విచక్ర వాహనం మీద చేరుకున్నారు.అనంతరం ఆయన ఆవాసాలలో త్రాగునీరు కొరకు ఏర్పాటు చేసుకున్న చెలమలను పరిశీలించారు. అక్కడ ఉన్న గుత్తి కోయిల తో ముచ్చటించి వారి యొక్క జీవన విధానం స్థితిగతులను, ఉపాధి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గుత్తికోయలతో మాట్లాడారు అటవీ సంపదను కాపాడాలని, పోడు కొట్టడం చట్ట వ్యతిరేకమని,ఎవరు చెట్లను నరకరాదని సూచించారు.గుత్తి కోయల అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని, విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.విలువైన జీవితాన్ని అందించడానికి గాను మరియు త్రాగునీరు మరియు మౌలిక వసతులు కల్పించడానికి సరైన రహదారి మార్గం కూడా లేనందున చింతల మెది లో నివసించే 6 కుటుంబాల వారు రోడ్డుకు చేరువుగా రావాలని దాని ద్వారా అన్ని మౌలిక వసతులు మరియు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ సూచించారు. గ్రామస్తులు త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో త్రాగునీరు కోసం సంపు నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో చలపతిరావు, మిషన్ భగీరథ డి ఈ శివయ్య, ఏఈ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శులు, అటవీ శాఖ అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉ





ండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లిస్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

-ఓటు హక్కు వినియోగించుకున్న 193 మంది ఉపాధ్యాయులు

ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రభుత్వ ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. ఇల్లందు బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం ఒకటే ఉండగా 218 ఓట్లకు



గాను 194 ఓట్లతో 88.53 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి ఎన్. చంద్రభాను పర్యవేక్షణలో సిఐ బత్తుల సత్యనారాయణ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దాతల సహాయ సహకారాలతో శివాలయానికి మౌలిక వసతులు

ఈఓ,కే వేణుగోపాలచార్యులు.

కారేపల్లి, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో అతి పురాతనమైన శివాలయం కలదు. ఈ శివాలయం ముందు గల వరండాలో నందీశ్వరుడు వేంచేసి ఉన్నారు. ఈ వరండాకు ఎలాంటి రక్షణ లేక పశువులు, వివిధ జంతువులు శివాలయంలోకి వచ్చి అపవిత్రం చేస్తున్నాయి. ఈ విషయం



తెలుసుకున్న గేటుగారేపల్లికి చెందిన భక్తులు బానోతు పరిష్య కాంతమ్మ దంపతుల కుమార్తె అల్లుడు అజ్మీర కృష్ణవేణి శ్యామల్ ల కుమారుడు గంగాధర్, కుమార్తె శృతి లు సుమారు 1,50,000 రూపాయల విలువైన గ్రిల్స్ లను ఆలయానికి బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా అందజేశారు. ఈ శివాలయము గేటు కారేపల్లి నుంచి సుమారు కిలోమీటర్ దూరంలో బుగ్గ వాగు ప్రక్కన ఉన్నది రాత్రి సమయంలో భక్తులు శివాలయంలోకి వెళ్లాలంటే చీకటితో అలుముకున్న ప్రాంతమై భక్తులు ఆలయానికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. చాలామంది భక్తులు ఆలయానికి రాలేకపోతున్నారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన భక్తుడు మంద అప్పారావు సుమారు ఒక లక్ష 61 వేల రూపాయలను కరెంటు కొరకు 18 స్తంభాలకు చలానా చెల్లించి స్వామి వారిపై ఉన్న భక్తిని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పర్సాపట్టాభిరామారావు, ఈవో కే వేణుగోపాలచార్యులు దాతలను ఘనంగా సన్మానించారు. భక్తులు దాతలు ఇరువురిని అభినందించారు.

## దాతృత్వం చాటుకున్న యువనేత నారపోగు వెంకట్

35వేలు ఆర్థిక సాయం, కృతజ్ఞతలు తెలిపిన కుటుంబాలు..

తల్లాడ, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్):

ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్నా అన్న స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ యువనేత, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు





నారపోగు వెంకట్ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వగ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు నేనున్నానని అండగా ఉండి ఆపద్బాంధవుడయ్యాడు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్ దేవ సహాయంకు 10వేలు, తడికమళ్ళ ప్రవీణ్ కు 10వేలు, తోటపల్లి సాయమ్మకు 10వేలు, ఇస్నేపల్లి వరమ్మకు 5వేలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గురువారం గ్రామంలో దళిత కుటుంబాలను పరామర్శించి, ఆయన తన వంతు సాయంగా నగదును అందించారు. గ్రామ మాజీ సర్పంచిగా విధులు నిర్వహించటంతో పాటు ప్రస్తుతం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రధాన అనుచరుడుగా హైదరాబాదులో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో తల్లాడ మండలానికి, స్వగ్రామానికి వచ్చినప్పుడల్లా సేవా కార్యక్రమాలు చేస్తూ జన్మభూమికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇటీవల గ్రామంలో అయ్యప్ప పడిపూజకు 50 వేలు, దళితుల సభకు సుమారు 2లక్షల రూపాయలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేసిన సంగతి విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి సరిగా లేక ఇబ్బందులు పడటంతో గ్రామస్తులు తనకు తెలియజేయడంతో స్పందించినట్లు తెలిపారు. తల్లాడ మండలానికి, గ్రామానికి ఎప్పుడు తన సేవలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నపల్లి వెంకటేశ్వర్లు, సాధం మల్లయ్య, పగిడిపల్లి గోపయ్య, లక్ష్మణ్, గొల్లమందల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండగగా శివపార్వతుల కళ్యాణం

కారేపల్లి, ఫిబ్రవరి 27, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పర్సా పట్టాభి రామారావు, ఈవో కె. వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్వామి వారి కళ్యాణం కనూకల పండగగా జరిగింది. ముందుగా గేటు కారేపల్లి గ్రామం నుంచి ఉత్సవమూర్తుల విగ్రహాలకు మంగళ స్థానాలను నిర్వహించి పల్లకిలో ఊరేగింపుగా శివాలయం వరకు తీసుకొచ్చి కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణపు క్రతువును గేటు కారేపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు లాయర్ పరసా అనంత నాగేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న దంపతులు, బొల్లు సందీప్, తేజస్వినిదంపతులు. పరసా హేమంతు, జోష్న దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణపు తంతును నిర్వహించారు. ఈ కళ్యాణం పూజారి వలివేటి సురేందర్ శర్మ, వలివేటి సురేష్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరస సనత్ కుమార్ ఆలయ సిబ్బంది పరస సాయి, కృష్ణ, భక్తులు సాయిని నరసింహారావు, నూకల నాగేష్, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన. రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అభ్యర్థులు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి): గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్





పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి, జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఎనిమిది గంటల నుండి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ ప్రారంభం కాగా పట్టభద్రులు ఉపాధ్యాయులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని పట్టభద్రుల మొత్తం ఓట్లు3459 కాగా2388 ఓట్లు పోలింగ్, జరిగినట్లు అధికారులు తెలిపారు.మండలంలో మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 127 కాగా 113 పోలింగ్ అయినట్లు అధికారులు వెల్లడించారు.పోలింగ్ దాదాపు 71% జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తోపాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సందర్శించారు. పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంగన్వాడి టీచర్ల ద్వారా పోలింగ్ చిట్టిలను పంపిణీ ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలోని ఎస్ఐ శ్రవణ్ కుమార్ ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు బేనర్ మహేష్ దత్ ఎక్కా, తోపాటు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ ఇండిపెండెంట్ అభ్యర్థుల తరఫున పార్టీ నాయకులు ప్రచారం చేశారు.

## ఏడుపాయల బ్రిడ్జిపై గుర్తుతెలియని శవం

కొల్చారం (ప్రజాజ్యోతి )



మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానం కు వెళ్ళు మార్గంలో మొదటి బ్రిడ్జి పై ఎడమవైపు ఫుట్పాత్ పై గురువారం ఒక గుర్తుతెలియని శవం పడియున్నట్టు గురువారం ఉదయం గుర్తించారు . అట్టి వ్యక్తి యొక్క వయసు అందాజ 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందన్నారు. అట్టి వ్యక్తి ఒంటిపై బూడిద రంగు దానిపై డిజైన్తో కూడిన ఫుల్ షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ పాయింట్ మరియు చాక్లెట్ కలర్ డ్రాయర్ కలవు అని .పోతంశెట్టిపల్లి పంచాయతీ సెక్రెటరీ విస్లావత్ అరుంధతి అని ఫిర్యాదు లో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.మృతుని యొక్క ఆచూకీ తెలిసినచో ఫోన్ నంబర్ .8712657919 మరియు మెదక్ రూరల్ .8712657916 ఫోన్ నంబర్ ర్లకు సమాచారం తెలుపాలన్నారు .

## ఘనంగా తెలంగాణ మోటార్ రివైండింగ్%ఆ% ఇంజనీరింగ్ యూనియన్ మూడవ ఆవిర్భావ దినోత్సవం

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27

కౌడిపల్లి మండల కేంద్రంలోని మోటార్ రివైండింగ్ మెకానికల్ నందన్ రెడ్డి షాపు




వద్ద గురువారం రోజున తెలంగాణ మోటర్ రివైండింగ్ ఇంజనీరింగ్ యూనియన్ మూడవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా మోటర్ రివైండింగ్ ఆర్ ఇంజనీరింగ్ యూనియన్ మండల అధ్యక్షుడు అల్మాయ్ పేట సుధాకర్ మాట్లాడుతూ మోటర్ వైండింగ్ ఆర్ ఇంజనీరింగ్ యూనియన్ సభ్యుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు వృత్తిరీత్యా ప్రాణాలు కోల్పోయిన వారికి ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా ప్రభుత్వం మండల కేంద్రంలో భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని మోటర్ రివైండింగ్ ఆర్ ఇంజనీరింగ్ యూనియన్ మెకానికల్ లకు కరెంట్ బిల్లులు మాఫీ చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి మెకానికల్ కు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ నందన్ రెడ్డి, ఇట్టబోయిన లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీశైలం, క్యాషియర్ ఉప్పరి నవీన్ , సభ్యులు శ్రీనివాస్, రాగుల సురేందర్ పటేల్, మాణిక్యం, జనార్ధన్, కుమార్ తదితరులున్నారు

## శివ అంటే..సర్వ మంగళకరం

### సిద్దేశ్వరానందగిరి మహారాజ్

జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ ): శివ అంటే మంగళం. శివ అంటే





శుభం, శివ అంటే సర్వకార్యజయం, శివ అంటే సర్వపాపహరం. వేదాల్లో శివుని పేరుకి ఇన్ని అర్థాలు ఉన్నాయని ఒక్కసారి శివనామస్మరణ చేస్తే చాలు.. పండితుడా, పామరుడా, చక్రవర్తా, కటిక పేదవాడా అని చూడడు. కోరిన కోరికలు తీరుస్తాడని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం అర్ధరాత్రి మహాశివరాత్రి సందర్భంగా ఆశ్రమంలోని 12 జ్యోతిర్లింగాలకు లింగోద్భవ సమయం 11:45 నిమిషాల నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష పుష్పార్చన ప్రారంభించారు. వేదమంత్రాలు, ఓం నమశ్శివాయ పంచాక్షరి నామంతో ఆశ్రమ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగింది. గురువారం ఉదయం 4: 45 నిమిషాలకు జ్యోతిర్లింగాలకు సప్త హారతులను నిర్వహించారు. 5:10 నిమిషాలకు మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, జహీరాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్, నారాయణఖేడ్, బీదర్, హైదరాబాద్ కు చెందిన భక్తులు జ్యోతిర్లింగాల రుద్రాభిషేకానికి హాజరయ్యారు.

# నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం

### కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### రేపల్లెవాడలో ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ



లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం, రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటు న్నారు, దిగుబడి ఎంత వస్తుంది, గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రణాళిక, ఎంత ఇసుక అవసరం, ఎంత సిమెంట్, ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు.ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం, మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్ ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని



అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడివో రమేష్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రయాగ్రాజ్ అయోధ్యను దర్శనం ముగించుకున్న కాంగ్రెస్ మాజీ పట్టణ యూత్ ప్రెసిడెంట్

### హెూలియా దాసరి మిత్ర బృంద సంఘం

జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పట్టణ కేంద్రం చెందిన జహీరాబాద్ కాంగ్రెస్ ఎక్స్ యూత్ ప్రెసిడెంట్ దాసరి మ్యాకలి రాములు వారి మిత్ర బృందం కలిసిన హోలియా దాసరితో కలిసి ఉత్తర ప్రదేశ్ లోని



ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళను సందర్శించి పుణ్యస్నానాల ఆచరించి అనంతరం అయోధ్యను రామ్ మందిరాన్ని దర్శించి వారణాసి పుణ్యక్షేత్రాలు దర్శించి తన స్వగ్రామం జహీరాబాద్ వెనుతిరిగి ప్రయాణం సాగించారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందాని దీన్ని ఆది శంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభ మైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు. కుంభమేళా స్నానానికి దాదాపు 850 ఏళ్లకు పైగా చరిత్ర ఉందాని దీన్ని ఆది శంకరాచార్యులు ప్రారంభించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పురాణాల ప్రకారం, సాగర మథనం ప్రారంభ మైనప్పటి నుంచి కుంభం నిర్వహించినట్లు చెబుతారు.



ఈ సమయంలో కొన్ని అమృతపు చుక్కలు భూమిపై పడ్డాయి.ఇవి ఎక్కడపడితే అక్కడ కుంభం నిర్వహించారు. ప్రయాగ, నాసిక్, హరిద్వార్, ఉజ్జయినిలో అమృతపు చుక్కలు పడ్డాయని పురాణాల్లో ఉన్నాయన్నారు. కోట్లాది సత్పురుషుల మధ్య స్నానం ఆచరించడం తన జీవితం ధన్యమైందని అన్నారు. అంతే కాకుండా వారణాసి అయోధ్య ఉజ్జయిని మహంకాళేశ్వరం ఓంకారేశ్వర్ ను వంటి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తెలంగాణ టీఎంసీ మెంబర్ దాసరి, డి వెంకటేష్, చిట్టెపు బాలరాజ్, నరసప్ప, వెంకటప్ప తాండూర్, బాబు, లోకేష్, బి రవి, మేకల కృష్ణ, ఏ బన్ను, సందర్శించి దర్శించుకున్నారు.

## బెంగాల్లో దొంగ ఓట్లను చేర్పించిన భాజపా

**మొదటిపేజీ తరువాయి..**

నకిలీ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో భాజపా చేర్చుతోందని దుయ్యబట్టారు. వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపడతానని హెచ్చరించారు. తృణమూల్ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడిన దీదీ భారత ఎన్నికల ప్రధాన కమిషనర్గా జ్ఞానేశ్ కుమార్ను నియమించడంపైనా ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా భాజపా ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. 2006లో భూసేకరణ వ్యతిరేక ఆందోళనల క్రమంలో చేపట్టిన 26 రోజుల నిరాహార దీక్షను ఆమె గుర్తుచేశారు. ఓటర్ల జాబితాను సరిచేసి, తప్పుడు ఓటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈసీ కార్యాలయం ముందు దీక్ష చేపడతానని అన్నారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు హరియాణా, గుజరాత్ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో చేర్చుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు. దిల్లీ, మహారాష్ట్రల్లోనూ భాజపా ఈ తరహా వ్యూహాలను అమలు చేసిందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తే విజయం సాధించలేమని భాజపాకు తెలుసునని, అందుకే తప్పుడు జాబితాను రూపొందించే పనిలో పడిందన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఇక్కడ రావని, బయట వ్యక్తులు (భాజపా) బెంగాల్ను స్వాధీనం చేసుకోవడాన్ని తాము అనుమతించబోమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు 215 చోట్ల విజయం సాధిస్తామని మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.

## ఎన్ని చట్టాలు చేసినా.. కఠినంగా అమలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి..**

వీరితో పాటు సమాజానికి కూడా అంతే బాధ్యత ఉందని జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. మహారాష్ట్రలోని పుణెలో 26 ఏళ్ల యువతిపై బస్సులో ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది. రాజకీయంగా దుమారం రేపుతోంది. దీనిపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు .నిర్భయ ఘటన తర్వాత చట్టాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. కేవలం చట్టాలతోనే అలాంటి ఘటనలను నివారించలేం.అందుకు ప్రభుత్వం, పోలీసులు, ప్రజలు కూడా బాధ్యతతో వ్యవహరించాల్సి ఉందన్నారు. అత్యంత రద్దీగా ఉండే బస్ స్టేషన్లలో ఒకటైన స్వర్గేట్లో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ దారుణం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. తన స్వగ్రామానికి వెళ్లేందుకు బస్స్టేషన్కు చేరుకున్న యువతితో నిందితుడు మాటలు కలిపాడు. అక్క అని సంబోధిస్తూ నమ్మించాడు. గ్రామానికి వెళ్లే బస్సు మరో చోట ఉందని చెప్పి బస్ స్టేషన్లోనే దూరంగా ఎవరూ లేని చోట ఆగి ఉన్న మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్ దగ్గరకు ఆమెను తీసుకెళ్లాడు. బస్సులోకి వెళ్లేందుకు యువతి తటపటాయించడంతో లోపల ప్రయాణికులు ఉన్నారని.. నిద్రలో ఉండటంతో వాళ్లు లైట్లు వేసుకోలేదని నమ్మించాడు. బస్సులోకి యువతి ప్రవేశించగానే తలుపు వేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడు దత్తాత్రయ రామదాస్ (36)గా పోలీసులు గుర్తించారు. అతడిపై అనేక కేసులు ఉన్నాయని, 2019 నుంచి బెయిల్ మీద ఉన్నాడని తెలిపారు. రామదాస్ను పట్టుకొనేందుకు 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అత్యాచారం జరిగిన ప్రాంతానికి 100 మీటర్ల దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉండటం గమనార్హం. నిందితుడి గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ.లక్ష రివార్డు ఇస్తామని పుణె పోలీసులు వెల్లడించారు. ఇక ఈ ఘటనపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్నాథ్ శిందే స్పందించారు. ఈ కేసుపై తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించిందని, నిందితుడిని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

## వ్యాక్సిన్ దుష్ప్రభావంతో చనిపోయిన వారి సంగతేంటి?

**మొదటిపేజీ తరువాయి..**



వ్యాక్సిన్ తీసుకున్న దేశ ప్రజల్లో కొందరు టీకా వ డ క హో వ డ ం తో దుష్ప్రభావాల కారణంగా చనిపోయారు. ఇలా చనిపోయిన వారి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు కేంద్రం ఏదైనా పాలసీ చేసిందో.. లేదో చెప్పాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అడిషనల్ సోలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటిని అడిగింది. కోవిడ్-19 వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత తన భర్త ఆరోగ్యం క్షీణించి చనిపోయాడని, తనకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేరళకు మిసెస్ సయ్యద్ సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ సుప్రీంలో విచారణకొచ్చిన సందర్భంలో ఎక్స్గ్రేషియాపై కేంద్రం స్పందించాలని ఆదేశించింది.
కరోనా సమయంలో?ఎమ్జ్ఞం÷నీ్స పేరుతో క్లినికల్ ట్రయిల్స్ లేకుండానే కొవిషీల్డ్ వ్యాక్సిన్కు కేంద్రం అనుమతి ఇచ్చిందని, దీంతో వ్యాక్సిన్ వేసుకున్న వారిలో దుష్ప్రభావం ఇప్పటికీ ఉందని అవేకెన్ ఇండియా మూమెంట్ ఆరోపించిన సంగతి తెలిసిందే. కొవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్న వారిలో గుండెపోటు, క్యాన్సర్, నరాల వ్యాధులు వంటివి వస్తున్నాయని అవేకెన్? ఇండియా మూమెంట్ ప్రతిధులు ఆరోపించారు. ఇప్పటికే చాలామంది మృతి చెందారని, వారికి కేంద్ర ప్రభుత్వంతో పాటు వ్యాక్సిన్ ?తయారీ సంస్థ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంతో పాటు వ్యాక్సిన్ ను ?ప్రమోట్? చేసిన సెలబ్రిటీలు కూడా సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## అధిక నిధులు తెచ్చి రోడ్ల అభివృద్ధికి శ్రద్ధ తీసుకుంటాను

### - రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):

జిల్లాకు అధిక నిధులు కేటాయించి రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మర్పల్లి





మండలంలో 3.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కల్కోడ గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.62 కోట్ల రూపాయల వ్యయంతో అదేవిధంగా రావులపల్లి గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.87 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు పునరుద్ధరణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. అనంతరం రావులపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత పీతాంబరేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా, కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని, గుడి చుట్టూ ప్రదక్షిణలు గావించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ శ్రవన్ ప్రకాష్, డిఇ శ్రీధర్ రెడ్డి, పంచాయత్ రాజ్ డీఇ జితేందర్, తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం, అన్నదానం

**- అన్నదానం నిర్వహించిన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

యాచారం, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో నందివనపర్తిలోని నందీశ్వర క్షేత్రం వద్ద కొనసాగుతున్న మూడు రోజుల ఉ



త్సవాల్లో భాగంగా గురువారం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు 5 వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరమేశ్వరుని అనుగ్రహంతో అన్నదాన కార్యక్రమం ప్రతి ఏటేటా నిర్వహిస్తున్నామని రాచర్ల అన్నారు. నేడు పూర్ణాహుతి, రథోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. భక్తులు ప్రజల సందర్శనతో ఈ క్షేత్రం మరింత ప్రసిద్ధి చెందుతుందని ఈ క్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి ఈ క్షేత్రానికి వేలాదిగా తరలివస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశి ధర్మకర్త పల్ల విజయేందర్ రావు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ నాయకులు పొలమోని రామకృష్ణ యాదవ్, మూడేడ్ల వెంకట్ రెడ్డి, నెర్రే శ్రీశైలం, పాశం జయప్రకాష్, వేలాదిగా ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి రాక

**మొదటిపేజీ తరువాయి..**

తర్వాత... తొలిసారిగా శుక్రవారం హైదరాబాద్ వస్తున్నారు.దీంతో ఆమెకు స్వాగతం పలికేందుకు పార్టీలోని నేతలంతా సమాయత్తమవుతోన్నారు. మీనాక్షి నటరాజన్.. హైదరాబాద్ వస్తున్న సందర్భంగా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని.. అలాగే శాలువాలు, బోకేలు తీసుకు రావద్దంటూ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. గాంధీ భవన్ ఆవరణలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీతోపాటు రాహుల్ గాంధఈ ఫొటోలు మాత్రమే ఉండాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ఆవరణలో ఉన్న ఇతర నేతల ఫొటోలు, కటౌట్లను సిబ్బంది తొలగించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967